RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 314 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, ఫిబ్రవరి, 17, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## అమెరికా వీసాల రెన్యువల్ మరింత ఆలస్యం..!




వాషింగ్టన్, : అమెరికా వీసాలు రెన్యువల్ చేసు కోవడానికి ఇక ఎదురుచూపులు మరింత పెరగనున్నాయి. హెచ్-1బీ, బీ1, బీ2 వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలను వ్యక్తిగత ఇంట ర్వ్యూ అవసరం లేకుండా రెన్యువల్ చేసే డ్రాప్‌బాక్స్ విధానం అర్హతను అమెరికా మార్చింది. 12 నెలల్లోపు గడువు ముగిసిన వీసాలను అదే క్యాటగిరీలో రెన్యువల్ చేయించుకునే అవకాశం డ్రాప్‌బాక్స్ ద్వారా ఉండేది. అయితే, కొవిడ్ సమయంలో వెయిటింగ్ పీరియడ్ ఎక్కువ కావడంతో 12 నెలల పరిమితిని 48 నెలలకు పెంచారు. దీంతో హెచ్-1బీ, బీ1(వ్యాపార), బీ2(పర్యాటక), ఎల్-1 వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల గడువు ముగిసి నాలుగేండ్లు అయినా అమెరికా కాన్సులేట్‌లలో ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సిన అవసరం లేకుండానే డ్రాప్‌బాక్స్ ద్వారా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు ఈ విధానాన్ని మరోసారి మార్చి, కొవిడ్‌కు ముందు ఉన్నట్టుగానే 12 నెలలకు కుదించారు. దీంతో నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల గడువు ముగిసి 12 నెలలు దాటిన వారు వీసాలు రెన్యువల్ చేసుకోవడానికి మళ్లీ యూఎస్ కాన్సులేట్‌లలో ఇంటర్వ్యూలకు వెళ్లాల్సి ఉంటుంది. వీసాల రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది. ఈ కొత్త విధానం ఇప్పటికే అమలులోకి వచ్చింది.




## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

- ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్ల పరుగులు
- త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు
- సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులు
- తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి,16,తెలంగాణ పత్రిక:
భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలు మార్గాల్లో సెమిహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించే ందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరు గులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ సైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయను న్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించ నున్నారు. ఈ ఏడాది రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహిం చారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీప ర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించ బోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబా టులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి.

## ఈ సమ్మర్ చాలా హాట్ గురూ

- రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశం
- గణనీయంగా ఉష్ణోగ్రతల పెరుగుదల
- అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వాతావరణశాఖ
- ముందుగానే ప్రారంభమైన వేసవి కాలం
- భారత వాతావరణ శాఖ హెచ్చరిక



హైదరాబాద్, ఫిబ్రవరి,16,తెలంగాణ పత్రిక:
తెలంగాణకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రా బోయే రోజుల్లో హైదరాబాద్ లో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఉ ష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేసింది. వడగా లులు,అత్యధిక ఉష్ణోగ్రతల పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతా వరణ శాఖ సూచించింది. తెలంగాణలో ముందుగానే వేసవి కాలం ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహా నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీలకు చేరుకోవచ్చని.. అలాగే రాష్ట్రంలోనే పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకునే అవకాశంఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో నగరంలో ఉష్ణోగ్ర తలు పెరగనున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీ ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## అప్పుడే సెక్రటేరియెట్ లో లీకులా..?



హైదరాబాద్, ఫిబ్రవరి,16,తెలంగాణ పత్రిక:
తెలంగాణ పరిపాలనా యంత్రాంగం మొత్తం కొలువుదీరే రాష్ట్ర సచి వాలయం భవనాలు పెచ్చులూడిన ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. సచివాలయం మూడో అంతస్తు నుంచి ఎదురు వైపున ఉండే డిజైన్ లోని ఓ భాగం ఊడిపోయింది. ఆ సమయంలో సీఎం రే వంత్ రెడ్డి సహా ఇతర మంత్రులు సచివాలయంలోనే ఉన్నారు. ఈ ఘటనలో సెక్రటేరియట్ పార్కింగ్ స్థలంలో ఉంచిన రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ కారుపై పెచ్చులు పడడంతో.. కారు పై భాగం దెబ్బతింది.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. నిర్మాణం పూర్త య్యి రెండేళ్లు కూడా పూర్తవకుండానే ఇలాంటి ఘటనలు జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దాంతో.. రాష్ట్ర ఉన్నతాధికారులు సైతంఈ ఘటన పై దర్యాప్తు ప్రారంభించారు. దాదాపు రూ.1200 కోట్లతో నిర్మించిన భవనం. దేశంలోనే అత్యంత పేరున్న సంస్థ నిర్మించి ందని ప్రచారం. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదంటూ ప్రభుత్వాలు ఊదరగొట్టేశాయి. తీరా.. రెండేళ్లు కూడా గడవక ముందే పెచ్చులూడు తూ నిర్మాణంలోని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి,16: న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గత సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డా రు. మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకుంటుండటంతో సందర్శించేందుకు భక్తులు పోటెత్తడంతో ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉ ండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుంది. తొక్కిసలా ట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.
తొక్కిసలాటలో పలువురు మృతి చెందినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. రద్దీని అంచనా వేశామని, అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి విచారణకు ఆదేశించినట్టు తెలిపింది.

## రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం...

**సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలి: జగ్గారెడ్డి**

**ప్రధాని మోదీ కులంపై రేవంత్ వ్యాఖ్యలు**

**రాహుల్ ను టార్గెట్ చేసిన బీజేపీ నేతలు**

**ఈ క్రమంలో స్పందించిన జగ్గారెడ్డి**

**తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా అంటూ కౌంటర్**

హైదరాబాద్, ఫిబ్రవరి,16,తెలంగాణ పత్రిక: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం... దాంతో బీజేపీ నేతలు రాహుల్ గాంధీని టార్గెట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి స్పందిం చారు. రాహుల్ గాంధీది బ్రాహ్మణ కుటుంబం అని వెల్లడించారు. దీనిపై ఏవైనా సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాజకీయాల కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఏనాడూ కులాన్ని వాడుకోలేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ క్రిస్టియన్ అని బండి సంజయ్ మాట్లాడుతున్నారు... తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## చికెన్ ప్లేస్ లోకి మటన్...

హైదరాబాద్, ఫిబ్రవరి,16,తెలంగాణ పత్రిక:
వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్య క్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు.



సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడం తో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్ద దిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నా రు. బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకా లు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు.

## అమెరికా,లండన్ బాటలో భారత్!



న్యూఢిల్లీ: వీసా, పాస్‌పోర్ట్ లేకుండా భారతదేశంలోకి ప్రవేశించే వారికి త్వరలో కఠినమైన శిక్షలు తప్పవు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించే విదేశీయులకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధించేందుకు కేంద్ర సర్కార్ సిద్ధమ వుతోంది. ఇందుకోసం కఠినమైన చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ బిల్లును పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ది ఇమ్మి గ్రేషన్ అండ్ ఫారినర్స్ 2025 చట్టాన్ని తీసుకు వచ్చేందుకు కేంద్ర సర్కార్ కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జాతీయ భద్ర త,సార్వభౌ మత్వానికి ము ప్పు ఉందని పేర్కొం టూ ఒక విదేశీ పౌరుడు భార తదే శంలోకి ప్రవేశించడా న్నినిరోధి ంచడం ఇదే మొ దటిసారి. ఇది మాత్రమే కాదు, ఒక విదేశీయుడికి మరొక దేశంతో ప్రత్యేక సంబం ధం ఉంటే, అత ను భారతదేశంలోకి ప్ర వేశించకుండా నిషేధిం చవచ్చు. కొత్త చట్టం ప్రకా రం, ఇమ్మిగ్రేషన్ అధికారిదే తుది నిర్ణయం. ఆయన తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే. దీనికి ముందు కూడా, విదేశీ పౌరులు ప్రవేశించకుండా నిరోధించారు. కానీ ఇది ఏ చట్టం, ఏ నియమంలో స్పష్టంగా ప్రస్తావించలేదు. ఇప్పుడు ఈ నిబంధన చట్టంగా అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది వలస ప్రక్రియను మరింత కఠినతరం చేస్తుందని భావిస్తున్నారు.ఒక విదేశీ యుడు నకిలీ పత్రాలను ఉపయోగించి భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతన్ని దేశం నుండి బహిష్కరించడమే కాకుండా, రెండు సంవత్స రాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంతేకాదు అదనంగా, రూ. లక్ష నుండి రూ. 10 లక్షల వరకు జరిమానా కూడా విధించవచ్చు.ప్రస్తుతం, వలసలు అడ్డుకునేం దుకు విదేశీయులకు సంబంధించి నాలుగు ప్రత్యేక చట్టాలు అమలు లో ఉన్నాయి. వీటిని కొత్త సమగ్ర చట్టంలో చేర్చాలని యోచిస్తున్నా రు. ఈ కొత్త నియమాలు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వస్తాయి. దీని కింద, పాత చట్టాలను విలీనం చేయడం జరుగుతుంది. విదేశీయుల చట్టం, 1946, పాస్‌పోర్ట్ చట్టం, 1920, విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టం, 1939 మరియు ఇమ్మిగ్రేషన్ (కెరీర్ లయబిలిటీ) చట్టం, 2000. కొత్త చట్టం అమలు తర్వాత, ఈ నాలుగు పాత చట్టాలను సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి సవరిస్తారు. తద్వారా విదేశీ పౌరుల పర్యవేక్షణ మరియు దేశ భద్రత ను బలోపేతం చేయవచ్చు. ప్రస్తుతం భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తున్నారు. ఒక వ్యక్తి నకిలీ పాస్‌పోర్ట్‌తో భారతదేశానికి వస్తే, అతనికి గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 వరకు జరిమానా విధించడం జరుగుతుంది.కొత్త చట్టం ప్రకారం, ఉన్నత విద్య కోసం భారతదేశంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ఏ విదేశీ విద్యార్థి అయినా వారి సమాచారాన్ని విదేశీయుల నమోదు అధికారులకు అందించాల్సి ఉంటుంది. అలాగే, విదేశీ పౌరులకు వసతి అందుబాటులో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, వైద్య సంస్థలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది.

## రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం -ఆగి ఉన్న డీసీఎం ను ఢీ కొట్టిన కారు



కొండపాక, ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పరిధిలో రాజీవ్ రహదారి పక్కన టీఎస్ 08 యుఎల్ 4119నంబర్ గల డీసీఎం ఆగి ఉన్నది. టీఎస్ 09 ఎఫ్ టి 0991నంబర్ గల కారులో నలుగురు వ్యక్తులు హైదరాబాదు నుండి కరీంనగర్ బంధువుల దగ్గరికి వెళ్తుండగా ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి ఢీ కొట్టారు. కారులో ప్రయాణిస్తున్న వారిలో చండి సురేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. చండి సురేష్ తండ్రి రాజ్యం ప్రయివేట్ కాంట్రాక్టర్ కారులో ప్రయాణిస్తున్న మిగతా వాళ్లకు గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిద్ర మత్తు వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అక్కడ ప్రత్యక్ష సాక్షులు భావిస్తున్నారు. గాయాలు అయినవాళ్ళ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చండి భీమయ్య తండ్రి రాజ్యం, వయస్సు 53, చండి మమత భర్త సురేష్ వయస్సు 53, చండి మమత భర్త పోచయ్య వయసు 35, మురలే పాలయ్య వయస్సు 80, అందరూ కలిసి హైదరాబాదు నుండి కరీంనగర్ బంధువుల దగ్గరికి ఫంక్షన్ కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న వారు హైదరాబాద్ జగద్గిరిగుట్ట వాసులుగా సమాచారం.

## కులగణనపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి: సిపిఐ నాయకులు డిమాండ్



కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 16. కోటగిరి మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో యశశ్రీ పాఠశాలలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదవర్గాలకు కాకుండా కార్పోరేట్ వ్యక్తులకు,సంపన్న వర్గాల కోసం కేటాయించిన పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉన్నదని వెంటనే సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ బిల్లును రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడాన్ని మేము సాగతిస్తున్నామన్నారు. బీసీ బిల్లును బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఆమోదింపజేసి బీసీ బిల్లును ముందుకు తీసుకురావాలన్నారు. లేనియెడల బీసీల పట్ల చరిత్రహీనులుగా మిలిగిపోతారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విటల్ గౌడ్ సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్, శంకర్, నాగరాజు, బాల్రాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యాన్ ను సీజ్ చేసిన పోలీసులు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి16): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని అంబాల గ్రామానికి చెందిన బోయిని రాజు అను అతడు ఆదివారం రోజున అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడని విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ట్రాలీ వాహనంలో పిడిఎస్ బియ్యాన్ని లోడ్ చేస్తున్న వాహనం నెంబర్ TS02UB-9210 అను వ్యాన్ ను సీజ్ చేయడం జరిగింది. రాజు అను వ్యక్తి దగ్గర 28 క్వింటాల రేషన్ బియ్యము ఉన్నట్లు గుర్తించారు. అట్టి బియ్యం విలువ సుమారు లక్ష తొమ్మిది వేల రెండు వందల రూపాయలుగా నిర్ధారించారు, బోయిని రాజు, వాహనాన్ని సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ.వీరభద్రరావు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 మునిపల్లి మండల మాజీ ఎంపిటిసి యాదయ్య గారి చెల్లెలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాయికోడ్ మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరేష్ , యాదప్ప , ఇస్మాయిల్ పటేల్ , లిఖిత్ పటేల్ , రమేష్ , సనిత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా వాణి రద్దు

ఫిబ్రవరి16(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం :జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు...

జగిత్యాల ఫిబ్రవరి 16(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో సంస్థ శ్రీ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సురేందేర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సన్త్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఐదవ ధర్మ గురువని బంజారా సంస్కృతి వేషధారణ జీవన విధానాలతో పాటు యావత్ బంజారా జాతిని ఎకాదటికి తీసుకువచ్చిన మహనీయులు, సేవాలాల్ చూపిన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పూజారి బానోత్ హంజారియా, కిషన్ నాయక్ , ఉప సర్పంచ్ భిక్యా నాయక్ , గ్రామ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు బాణావత్ తిరుపతి నాయక్, హపావత్, గంగాధర్, రాజు, అంబాజీ, తిరుమల్, బలరాం ,మాజీ సర్పంచ్ మల్లయ్య, వెంకటేష్ ,దేవేందర్, తిరుపతి, కొమురయ్య ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కార్యకర్తలతో కాసేపు ముచ్చటించిన మాజీ ఎంపీ కవిత..!

### - బాగున్నావా సద్గుణ అంటు కవిత ఆత్మీయ పలకరింపు
### -అందరని ద్రుష్టినీ ఆకర్శించిన కౌగిలింత దృశ్యం

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక):హైదరాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో మాజీ ఎంపీ, జాగృతి అధ్యక్షురాలు కవిత కుకునూరుపల్లి మండల కేంద్రంలో కాసేపు ఆగి కార్యకర్తలతోని ముచ్చటించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. పక్కనే ఉన్న బిఆర్ఎస్ మహిళా నాయకురాలు, ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణను బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించి, కౌగిలించుకున్న జాగృతి అధ్యక్షురాలు కవిత, కోల సద్గుణ కౌగిలింత దృశ్యం అక్కడ ఉన్న అందరి ద్రుష్టినీ ఆకర్శించింది, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ఈనెల 23న కొత్తగూడెంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

### జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించిన కరాటే అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇంద్రాల శ్రీధర్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : ఈనెల 23 వ తేదీ ఆదివారం 2025న కొత్తగూడెంలో జరగబోయే కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన మరియు క్రీడా అధికారి పరంధామ రెడ్డి , జిల్లా ఒలంపిక్ అసోసి యేషన్ అధ్యక్షుడు జి యుగంధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి పి కాశీ హుస్సేన్, ఆర్చరీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా శంకరయ్య, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కృష్ణ మరియు వివిధ క్రీడల ప్రెసిడెంట్లు సెక్రటరీలు పాల్గొనడం జరిగినది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల కరాటే పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క టోర్నమెంట్లో అందరూ పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది.ముఖ్యంగా వివిధ కేటగిరిలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది కట మరియు కుమితి విభాగాల్లో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనపరుచుకోవాల్సిందిగా కరాటే టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇంద్రాల శ్రీధర్ తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు సమాయత్తం అవ్వండి రానున్న రోజులు బిఆర్ఎస్ వే

### - తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష
### - కార్యకర్తలతో మాజీ ఎంపీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక):కార్యకర్తలందరు స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆగి కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి, ప్రజలు అత్యాశకు పోయి మోసపోయారన్నారు. బిఆర్ఎస్ పాలనలో, కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కేసిఆర్ మాత్రమే తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష అన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ వేనని, కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలనీ, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. కుకునూరుపల్లి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసిన మాజీ ఎంపీ కవితకు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బాణసంచ కాల్చి, పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ఆర్ఈజిఎస్ సభ్యురాలు కోల సద్గుణరవీందర్, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, జాగృతి రాష్ట్ర నాయకుడు అనంతుల ప్రశాంత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, మాజీ సర్పంచ్ లు కిరణ్



చారి, బచ్చలి మహిపాల్, కర్రోళ్ల కనకయ్య, కోల శ్రీనివాస్, రెడ్డమైన కనకయ్య, మాజీ ఎంపీటీసీ భూమాగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అజిమొద్దీన్, బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం ఐలయ్య బిఆర్ఎస్ నాయకులు కోల రవీందర్, కొంతం రాజు, పాల శంకర్, కొం తం రవి, గౌటి సంపత్, బూరమైన నర్సింలు,బక్కని యాదయ్య, చిన్నరాజీగాని మధు, మల్కి స్వామి, కోరే చరణ్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాల దాసరిలను గ్రూప్-1లో చేర్చాలి

### మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక): మాల దాసరి (హరిదాసుల)వర్గీకరణను సరిచేసి మాకు న్యాయం చేయాలని మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రిజర్వేషన్ మార్పుల పేరుతో మాల దాసరి హరిదాసులను అభివృద్ధి చెందిన గ్రూప్-సి లో చేర్చి వారి హక్కులను హరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సం క్రాంతి ముందు భోగి పండుగ రోజున మేము ఆడే పాడే పాటలతో మాల దాసరిలు హరిదాసులుగా గుర్తింపబడుతుండేవారమని కానీఇప్పుడు మాల దాసరులను మాల దాంట్లోని ఉపకులాల్లో విలీనం చేసేశారనీ ఇది మాల దాసరి (హరిదాసుల) హక్కులపై జరుగుతున్న అన్యాయానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాల దాసరి (హరిదాసు)లను వేరే ఉపకులాల్లో కలిపే బదులు సంచార జాతుల్లో ఒక్కటిగా గుర్తించి మాల దాసరి కుటుంబాలను గ్రూప్-1లో చేర్చే వరకు మా పోరాటం ఆగదని ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పదివేల మంది మాల దాసరి హరిదాసుల వేషధార ణలో గాంధీభవన్ ను ముట్టడిస్తామని రేండ్ల సమ్మయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి16 రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ మాజీ సర్పంచ్ గంప చంద్రశేఖర్ కుమారుడు ఓంకార్ - వేద చరిత వివాహ వేడు కలకు అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గజ్వేల్ లో ఆదివారం మధ్యాహ్నం హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ వేడుకలలో మండల నుండి వివిధ పార్టీల నాయకులు రాయికోడ్ మండల బీఆర్ఎస్ నాయకులు డి పవన్ కుమార్, సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గంభీరావుపేటలో బిజెపి ఎమ్మెల్సీ ఓట్ల ప్రచారం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి మల్క కొము రయ్య ల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్తున్నారని అభివృయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వారికి మనంమరింత బలాన్ని చేకూర్చే విధంగా మన ఎమ్మెల్సీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజుగౌడ్ పత్తి స్వామిరాజ్ రాజిరెడ్డి రవి గౌడ్ సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ ఎర్ర భాస్కర్ నరసింహులు రమేష్ కోక్కు దేవేందర్ యాదవ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ఈటెల రాజేందర్ కు టీజేయు డైరీ అందజేత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో ఆదివారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్ అందజేసిన టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా పనిచేయాలని, జర్నలిస్టులకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని, జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ చారి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, రాజు, మహేష్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫానగర్ లో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఆదివారం రోజున ఎస్సీ మాల కుల సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ బోనాలు తీశారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామం చల్లగా ఉండాలని కోరుకుంటూ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ బోనాలను తీయడం జరుగుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో బండ రమేష్ బండ రాములు బండ ఎర్ర ఎల్లయ్య అనంత నర్సింలు బండ అంజయ్య మల్యాల సురేందర్ బండ విశ్వనాథం బండ నర్సయ్య బండ విజయ్ శేరి పెల్లి నారాయణ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

NAME CHANGE (పేరు మార్పు)

Rajamani Thoorpu (Old Name), R/o H. No. 1-39 Vengwapet (v), Nirmal (M), District-Nirmal, Telangana Have Changed My Name As Koppula Laxmi (New Name)

TP-NRML-01

# సంపాదకీయం

## ఉక్రెయిన్ పోరు ముగిసేనా ! -

అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇద్దరూ అంగీకరించారు. ఇద్దరు నేతలూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి.యితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదు శాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూ ఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకొనే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభం ఉండదు ఇదీ బుధ, గురువారాల నాటి వార్తల సారం. మరోవైపున అంతకు ముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ ఏమన్నాడు! ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు. మా భూభాగాలను తిరిగి ఇస్తే దానికి బదులుగా మేము ఆక్రమించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లో అయినా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే. ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి. అనేక చిక్కుముడులు వున్నందున దీన్నుంచి ఎలా ముందుకు పోయేదీ తెరమీద చూడాల్సిందే తప్ప ఊహించి చెప్పలేము.తాను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదు శాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూ ఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకొనే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభం ఉండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కారానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రాయిల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే. ఒక వైపు 2014కు ముందు ఉన్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా అంటే లేదు అని వేరే చెప్పనవసరం లేదు.చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన ఎజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు. ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలి నుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తనలో భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాలలో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు 20 శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్‌స్కీ చెబుతున్న కురుస్కు ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపు ముక్కగా వాడే పరిస్థితిలో లేదు. ట్రంప్, అతని అధికార గణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరితే జెలెన్‌స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితం అయితే ఐరోపా దేశాల పరువు పోవటం ఖాయం.యితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదు శాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూ ఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకొనే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభం ఉండదు ఈ మాత్రం దానికి మూడేళ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్‌స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా-ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్‌స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్లు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు. శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

# బర్డ్ ఫ్లూ దెబ్బకి చికెన్ మార్కెట్ వెలవెల - చేపల మార్కెట్ కలకల






తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 16: ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బర్డ్ ఫ్లూ వ్యాధి భయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఈ దెబ్బతో ప్రతి ఒక్కరు చికెన్ కోడిగుడ్లు తినడం మానేస్తున్నారు.

మార్కెట్లో కూడా కేజీ చికెన్ ధర 100 రూపాయలకు పడిపోయింది. కోడిగుడ్ల ధరలు కూడా భారీగా పడిపోతున్నాయి.చికెన్ సెంటర్ లవద్ద ఒక్కరూ ఇద్దరు మాత్రమే కనిపిస్తుండగా చేపల మార్కెట్ వద్ద మాత్రం గుంపులు గుంపులుగా జనాలు ఉండడం విశేషం ఆదివారం వచ్చిందంటే ఇక చేపల రెటు కూడా అమాంతం పెరిగి పోతుంది గతంలో నాటు కోళ్లు మాత్రమే గ్రామాల్లో ఉండేవి పౌల్ట్రీ పరిశ్రమ డెవలప్ అయిన తర్వాత చికెన్ తినే వారి సంఖ్య పెద్ద ఎత్తున పెరిగింది ప్రతి ఫంక్షన్ కి చికెన్ ఎక్కువగా వడ్డిస్తూ ఉంటారు. అయితే ఈ పౌల్ట్రీ పరిశ్రమలో పెంచే కోళ్ళకు వాక్షిన్ వేసి స్టేరాయిడ్స్ ఇచ్చి పెంచుతుంటారు. వీటికి బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యమైన విషయం ఏమిటంటే చికెన్ లివర్ ఎక్కువగా తినకూడదని వేసవిలో ఈ బర్డ్ ఫ్లూ ఎక్కువగా సోకుతుందని ముఖ్యంగా తెలంగాణలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాకపోయినప్పటికీ, సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహా రాష్ట్రం లో బర్డ్ ఫ్లూ కేసులు పెద్ద ఎత్తున ఉన్నాయి.దీంతో తెలంగాణలోకి ఇతర రాష్ట్రాల నుంచి కోడిగుడ్లు చికెన్ రాకుండా జాగ్రత్త పడుతున్నారు.



## గజ్వేల్ లో ఘనంగా మైనంపల్లి హన్మంతరావు

# వివాహ వార్షికోత్సవ వేడుకలు





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు-వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాయిని యాదగిరి, గోపాల రావు, ఉప్పల ప్రవీణ్, కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు-వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్నా అంటే నేను ఉన్న అంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ ప్రజల ప్రేమ అభిమానాలు పొందిన మైనంపల్లి హన్మంతరావు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోహనన్నగారి రాజు, గోపాల్ రావు పంతులు, యెర్ర రాజశేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఫారుక్ జానీ, బంగారురెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ పంతులు, సయ్యద్ బాబా, సమీర్ ఇర్షాద్, నాయిని తిరుపతి, శశిభూషన్, కరుణాకర్, మహేశ్వర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ప్రచార పర్యటనలో జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ నాయక్



తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి. 16.ఈరోజు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ నాయక్ గారు ఈరోజు జైనూర్ మండలములో సోయినూర్ హసేపల్లి రామ్ నాయక్ తండా జెంద గుడా పొలాష లో జయంతి ప్రచార కార్యక్రమానికి వెళ్ళారు అలాగే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివ ప్రసాద్ నాయక్ గారు మాట్లాడుతూ ఏడాదిలో ఓకే ఒక్క రోజు వచ్చే పండుగా శ్రీ సంత్ సద్గురు సేవా లాల్ జయంతి అని మనం భారీగా తరలి వచ్చి మన ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు గత ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం మన కోసం ప్రత్యేక నిధులు కేటాయించి మనకు ప్రాధాన్యత ఇస్తోంది అని కృతజ్ఞత భావం తో అందరం ఏకమై మనకు కావాల్సిన హక్కులు సామరస్యంగా సాధించుకుందాం అని అన్నారు ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో పరిసర ప్రాంతాలలో ఉన్న తండా వాసులు తప్పకుండా జయంతి కార్యక్రమంలో పాల్గొనీ సభ విజయవంతం చేయాలని కోరారు వారి వెంట ఏ ఐ బీ స్ స్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ గారు మధు అజ్మీరా గారు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు ఎమ్మెల్సీ బరిలో ఉన్నా

## ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి పూల రవీందర్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 16:ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ,ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు ఎమ్మెల్సీ బరిలో ఉన్నానని అభ్యర్థి పూల రవీందర్ అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలోభాగంగా అభ్యర్థి పూల రవీందర్ ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు బరిలో ఉన్నానని గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించి అనేక సమస్యలు సాధించానని, తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్గా వ్యవహరించి సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించానని పేర్కొన్నారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి ముఖ్య మంత్రిని మెప్పించి మెరుగైన పిఆర్సి ఇప్పించడంలో కీలక భూమిక పోషించానని,గత ఆరు సంవత్సరాల క్రితమే పండిట్ పీఈటీల అప్‌గ్రేడేషన్ జీవోలు సాధించానని కొంతమంది సంఘ బాధ్యులు జీర్ణించుకోలేక కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని కోర్టు కేసు వేకెట్ చేయించి పండిత్ పి ఈ టి లకు పదోన్నతులు కల్పించడంలో నా వంతు



పాత్ర పోషించాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేయు మహిళా సి ఆర్ టి లకు 12 నెలల వేతనాలు , ప్రసూతి సెలవులు కేంద్ర మంత్రి జగదేకర్ను ఒప్పించి ఇప్పించానని రాష్ట్ర ప్రభుత్వం కు ప్రాతినిధ్యం చేసి 30శాతం కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ ఇప్పించానని, ఈ మధ్యకాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు , చైల్డ్ కేర్ లివ్, ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రికి ప్రాతినిధ్యం చేసి ఒప్పించానని త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. బహుజన ఉపాధ్యాయుల మరియు బలపరిచిన సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్నానని ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు నన్ను ఇంకా ముందుకు తీసుకు వెళతుందని శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన తదుపరి సర్వీస్ రూల్స్ ల సాధన, మెరుగైన పిఆర్సి ఇప్పించడం, కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇప్పించడం, గురుకులాల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పని వేళలు మార్చడం, హెల్త్ కార్డులు ఇప్పించడం, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కు ఘన స్వాగతం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక): రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కు ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలోని కొండపోచమ్మ దేవస్థానం వద్ద టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ నేతలతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, పీసీసీ కార్యదర్శి గోపాలరావు పంతులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల ముందు జాగ్రత్తతో తప్పిన ప్రమాద తీవ్రత



పాలకుర్తి ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక):ఆదివారం రోజు ఉదయం లారీ భీభత్సానికి పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే పెను ప్రమాధమే జరిగేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. పాలకుర్తి చౌరస్తా నిత్యం వందల మందితో బిజీగా ఉంటుంది. జనగామ, హన్మకొండ, హైదరాబాద్, తొర్రూరు, తిరుమలగిరి వెళ్ళే ప్రయాణికులు తెల్లవారు జామునే చౌరస్తాకు చేరుకుంటారు. గ్రామాల నుంచి వివిధ పనుల మీద మండల కేంద్రానికి వచ్చే ప్రజలతో రద్దీగా ఉంటుంది. ఇంతకు ముందు ప్రయాణికులను తీసుకెళ్ళే ఆర్టీసి బస్సులతోపాటు ప్రైవేటు వాహనాలన్నీ చౌరస్తాలో నాలుగు వైపులా నిలిచేవి. దీనికి తోడు చౌరస్తాకు ఆనుకొని పండ్ల బండ్లు, ఇతర వ్యాపార దుకాణాలతో ఇరుకుగా ఉండేది. ఇలాంటి ప్రమాధాలను ముందే హెచ్చరించిన సిఐ మహేందర్ రెడ్డి తన సిబ్బందిని ఏర్పాటు చేసి వినియోగంలో లేని బస్టాండ్ ను పునరుద్ధరించారు. ఆర్టీసి బస్సులు చౌరస్తాలో కాకుండా కేవలం బస్టాండ్లో మాత్రమే ఆగేలా చర్యలు తీసుకున్నారు. అప్పటి నుండి ప్రయాణికులంతా బస్టాండుకు మాత్రమే వెళుతున్నారు. గత రెండు నెలలుగా రెండో ఎస్సై లింగారెడ్డి చౌరస్తాను ఆనుకొని ఉన్న దుకాణాలను ఖాళీ చేయించడంలో శ్రద్ధ తీసుకున్నారు. పైరవీలకు తగ్గకుండా ఖచ్చితంగా వ్యవహరించారు. ప్రైవేటు వెహికిల్లను రోడ్డు పక్కను నిలుపకుండా నివారించారు. దాంతో చౌరస్తాలో ప్రజల రద్దీ తగ్గింది. ఏది ఏమైనా గత కొంత కాలంగా ఎస్సై లింగారెడ్డి ఇటు చౌరస్తాలో, అటు బస్టాండ్ పై చేసిన కృషి అభినందనీయం.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పెద్దపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ గా శ్రీకాంత్ రావు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పెద్దపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లి శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు.






# భగీరథున్ని దారి మళ్ళిస్తున్న అధికారులు..!!

## తాగే నీరుని పంటల సాగుకి మళ్లిస్తున్న మిషన్ భగీరథ సిబ్బంది

- ఇంత జరుగుతున్న ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు

- ఇంటింటికి నీటి సరఫరా చేయాలి-గ్రామాల్లో 100 శాతం పన్నువసూలు చేయాలని చెప్పిన కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!?





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 16:– చివరికి త్రాగే నీరుకి అధికారులు అమ్ముడుపోతున్నట్లు వ్యవహరిస్తున్న శైలి ఎంత మాత్రం సమంజసం కాదంటూ పలు గ్రామాల ప్రజలు నీటి కోసం అల్లాడుతూ అనుకుంటున్నా మాటలివి. ప్రత్యేకంగా "తెలంగాణ పత్రిక" కి జిల్లాలోని పలు మండలాల్లో ఆయా గ్రామాలకి మిషన్ భగీరథ మీరు రోజుల తరబడి రాకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు అధికారులను అడుగుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తూ మిషన్ భగీరథ నీరుని అక్రమంగా వ్యవసాయానికి ఉపయోగించుకునే ఫోటోలను వీడియోలను పంపి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఏమైనా అంటే తమ మాట వినడం లేదని అధికారులు అసలు మా వైపు నుండి ఆలోచించకపోవడం దుర దృష్టకరమని చాలా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రజలకి ప్రతి గ్రామంలో త్రాగునీరు ముఖ్యంగా అందుబాటులో ఉండి నీటి సమస్యకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గత ప్రభుత్వం 'మిషన్ భగీరథ' అనే పేరుతో ప్రతి గ్రామానికి నీరు అందించే ప్రయత్నం చేసిన విషయం అందరికీ తెలిసిందే. వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామానికి పైప్ లైన్లతో మంచినీటి వసతి కల్పించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. ఇప్పుడు అదే అటు అధికారులకు వేసవికాలంలోనూ పంటలు తీసే మరి కొంతమంది వ్యవసాయదారులకు వరంగా మారిందని చెప్పవచ్చు. అలా జిల్లా మొత్తం మీద మిషన్ భగీరథ మంచినీటిని మొక్కజొన్న పంటకి వరి పొలాలకి వ్యవసాయదారులు మళ్లించుకున్నప్పటికీ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల ఆయా గ్రామా లకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా సరిగ్గా అందడం లేదని చాలా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోనే జిల్లా కలెక్టర్ ప్రతి గ్రామానికి రానున్న వేసవికాలం దృష్ట్యా అధికారులు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందని తెలియజేస్తూ 100% ఇంటి పన్నును సైతం వసూలు చేయాల్సిందేనని చెప్పుకొచ్చారు. ఇంటి పన్ను మాత్రం 100 శాతం వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకి త్రాగేందుకు ఉపయోగించుకునే మిషన్ భగీరథ నీటిని మాత్రం వ్యవసాయ పంట పొలాలకు దారి మళ్లిస్తున్నారు అనే ఆరోపణలు చాలా గ్రామాల నుండి వెల్లువెత్తుతున్నాయి. పంట పొలాలకు ఆనుకొని వెళ్లిన పైపులైన్ల ను కావాలని కొంతమంది వ్యవసాయదారులు తమ పంట పొలాలకు మిషన్ భగీరథ నీరును మళ్లించి పైప్ లైన్ సైతం వేసుకుంటూ పంటలను పండించుకుంటున్నారు. అలా అని ఏదో మారుమూల గ్రామాలకి అనుకుంటే పొరపాటే అవుతుంది మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారుల పక్కనే కావాలని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉంచుతూ కనిపించడం మరికొన్ని చోట్ల వ్యవసాయదారిలో ఏకంగా మిషన్ భగీరథ పైప్ లైన్ కి వారి సొంత వ్యవసాయ పొలానికి ఉపయోగించుకునే పైపులను జోడిస్తూ మిషన్ భగీరథ నీరుని వ్యవసాయానికి వినియోగించుకుంటున్నారు. ఈ విషయం ఆయా మండలాల మిషన్ భగీరథ ఏఈలకు తెలియదా అంటే వారి కనుసనల్లోనే ఇదంతా జరుగుతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం ముధోల్ నియోజకవర్గంలోని మూడు గ్రామాల పరిధిలో ఇలా కావాలని భగీరథ నీరుని వ్యవసాయ పంట పొలాలకి దారి మళ్లించేస్తున్నారు. రోజుల తరబడి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలని ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముధోల్ నియోజకవర్గం లోని తానూర్ మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న హిప్నెల్లి గ్రామ సమీపంలో ఏకంగా పైపులతో మొక్కజొన్న పంటకి నీటిని మళ్లి చేస్తున్నారు. ముధోల్, బాసర, కుబీర్, కుంటాల మండలాల్లోనూ ఉన్నటువంటి మిషన్ భగీరథ సంపుల దగ్గర సైతం కావాలనే లీకేజీలు ఉండేలా చేస్తున్నట్లు మరికొంతమంది అంటున్నారు. మరోవైపు దిలవార్పూర్ మండలంలోని ప్రధాన రహదారులే కాకుండా గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలలో ఉన్నటువంటి మిషన్ భగీరథ పైప్ లైన్ ల నుండి అక్రమంగా నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్న నేపథ్యం లో అధికారులు మాత్రం ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని ఆయా మండలాల, గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వేసవికాలంలో అనేక తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటామని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించే మిషన్ భగీరథ ఏఈ, లు మరియు పై అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పలు మండలాల గ్రామాలనుండి ప్రజలు కోరుతున్నారు.

# హామ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## ఆర్ అండ్ బి రోడ్ల పరిశీలన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో హామ్ (హైబ్రిడ్ అన్యుటి మోడల్) కింద లింగన్నపేట గంభీరావుపేట మార్గమధ్యంలోని బ్రిడ్జి నిర్మాణా ప్రదేశాన్ని నర్మల నుంచి కోళ్ల మద్ది వరకు రోడ్ల నిర్మాణం తోపాటు మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పరిశీలించారు రోడ్డు నిర్మాణ పనులను త్వరగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్ నవ్య శ్రీ ఉన్నారు

# ఆరు గ్యారెంటీల అమలుకై ఫిబ్రవరి 20 న

# ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16 :గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఆపసోపాలు పడుతుందని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ఎద్దేవ చేశారు.యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం, బహుపేట గ్రామాలలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ,ప్రజలకు ప్రధానంగా ఉపయోగపడే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు నెలకు 25 వందలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు తదితర గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ఏడవ గారెంటీగా ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మిస్తానని చెప్పిన రేవంత్ ఎన్కౌంటర్లతో పాలన ప్రారంభించారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తను ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య భారత కార్మిక సంఘాల జిల్లా నాయకులు పంజాల మురళి ,భూష శ్రీశైలం, పివై ఎల్ డివిజన్ అధ్యక్షులు పాకాల నరేష్,మండల నాయకులు మేకల వెంకటేష్, కుండె బీరయ్య, ఆసర్ల స్వామి,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు చిరబోయిన కొమురయ్య,బుడిగే లక్ష్మయ్య, తలారి వెంకటేష్, జోగు శీను, బుడిగె ఐలయ్య, చీక నరేష్,పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఆర్.ఉదయ్,శివరాత్రి మహేందర్,జిట్ట బోయిన నర్సింలు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల గోడపత్రిక ,

# కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16:భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో మహాశివ రాత్రి సందర్భంగా ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉత్సవాల గోడపత్రిక కరపత్రాలను ఆదివారం రోజున భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేయడం జరిగింది. పవిత్ర మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్ని రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆలయ దాతల సహకారంతో ఉత్సవాలను అన్ని విధాల లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది.ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ,మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి,ధర్మకర్త కాల్య స్వాతి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పిట్టల బాలరాజు, పడిగెల ప్రదీప్,ఈరపాక నరసింహ,నిసంగి విద్యాసాగర్, చందుపట్ల రాజేశ్వరరావు, నానమ్మ కృష్ణ, వస్తుపుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

# ప్రమాదాలకు నిలయంగా రాజీవ్ చౌరస్తా

### -పోలీసుల చొరవతో తగ్గిన ప్రమాద తీవ్రత -నాలుగు కూడల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి: ప్రజలు -తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి











పాలకుర్తి ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక):పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో, లారీ రోడ్డు పక్కనే ఉన్న పాన్ షాప్ లోకి చొచ్చుకుపగా,బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, క్షతగాత్రులకు తగిన మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు నుండి జగద్గిరిగుట్ట వెళ్లే బస్సు, తిరుమలగిరి నుండి స్టేషన్ ఘనపూర్ కు భారీ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొన్నాయి. ఢీ కొన్న లారీ చౌరస్తాలో గల ఒక పాన్ షాప్ లోకి చొచ్చుకువెళ్ళింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలవగా, వారిని వెంటనే హుటాహుటిన పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుల్లో ఒక్కరు సీరియస్ గా వున్నట్లు సమాచారం. సీరియస్ గా వున్న వ్యక్తిని జనగామ జిల్లా దవాఖానకు తరలించారు. సంఘటన స్థలానికి పాలకుర్తి ఎస్ దూలం పవన్ కుమార్ తన సిబ్బందితో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

స్పందించిన ఎమ్మెల్యే.....

రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్పందించి ఫోన్ ద్వారా పోలీసులు, వైద్యులతో మాట్లాడారు. అవసరమైతే క్షతగాత్రులను హైదరాబాద్ కు తరలించి మంచి వైద్యం అందించాలని, డాక్టర్లను ఆదేశించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున కావాల్సిన సహాయం అందజేస్తామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా, ఆ సమయంలో చౌరస్తాలో పెద్దగా జనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని, లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.సంఘటన స్టలాన్ని పరిశీలించిన వరంగల్ ఆర్ ఎం అండ్ డీ.ఎం.....పాలకుర్తి మండలం రాజీవ్ చౌరస్తాలో ఈరోజు బస్సు మరియు లారీ ఢీకొన్న విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి సంఘటన జరిగిన తీరును స్థానికులతో అడిగి తెలుసుకున్న వరంగల్ డిప్యూటీ ఆర్ ఎం, భాను కిరణ్, డి ఎం (వరంగల్ వన్ డిపో ) మోహన్ రావు, అనంతరం చౌరస్తాలో కలియతిరిగి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చెయ్యాలని సంబంధిత అధికారులకు తెలపాలని పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డిని కోరారు.

# పేదల సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..

### - రాష్ట్రంలో "కులగణన" సాహసోపేతం..- ఎస్సీ వర్గీకరణకు చర్చబద్ధత కల్పించనున్న కాంగ్రెస్..- గాలిలో దీపంగా మారిన గజ్వేల్ అభివృద్ధి..- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి- బెజుగామ గ్రామ యువత భారీగా కాంగ్రెస్ లో చేరిక



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చారిత్రాత్మకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ నేత శివారెడ్డి, మల్లేషంగౌడ్ ఆధ్వర్యంలో బెజుగామకు చెందిన పలువురు యువకులుప్రవీణ్, అనిల్, కర్నాకర్, దివాకర్, రాజు, మహిపాల్, శ్యాం కుమార్, స్వామి, ప్రవీణ్, సాయి, మధు, అనిల్, రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కుల గణన సాహసోపేతమని, చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుండగా, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా ఆయన ప్రకటించారు. పంట రుణమాఫీ, రైతు భరోసాతో అన్నదాతలు సంతోషంగా ఉండగా, త్వరలోనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధీటుగా తిప్పికొట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సుముఖంగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీల పాలిట దైవంగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గజ్వేల్ అభివృద్ధి గాలిలో దీపంగా మారిందని, మన ఎమ్మెల్యే కేసీఆర్ బయటకు రాడని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే పెండింగ్ దశలో నిలిచిపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నక్క రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం



కథలపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16:జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో అలకుంట పోచమ్మకు శనివారం రాత్రి 11 గంటలకు అగ్ని ప్రమాదంలో కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు పోచమ్మ గుడిసెలో విద్యుత్ వైర్లతో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అనుకున్నట్లు చెప్పారు ఈ ప్రమాదంలో పూర్తిగా కాలిపోగా ఇంట్లోని వస్తువులు రూపాయలు 22 వేల నగదు కాలిపోయాయని బాధితులు పేర్కొన్నారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

## శ్రీశైలం పాదయాత్ర శివస్వాములకు మజ్జిగ,పండ్లు పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16:గత 40 రోజులుగా శివదీక్ష కొనసాగించిన శివస్వాములు ఇరుముడి కట్టుకుని పాదయాత్ర గా శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములకు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో మజ్జిగ పండ్లు పంపిణీ చేశారు.ఎంతో భక్తి శ్రద్ధలతో శివమాలలు ధరించి నిష్టతో మండల దీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలం కు పాదయాత్ర తో వెళ్ళటం చాలా గొప్ప విషయం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మెన్ కొల్లూరి రాజు ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ గంగరాజు సతీష్ ముదిరాజ్ పిలక సంతోష్ కిషోర్ రాళ్లబండి కృష్ణాచారి ధీరవత్ వినోద్ ఎదగని సంతోష్ విజయ్ వర్షిత్ లు పాల్గొన్నారు

## భూషణరావుపేటలో లక్ష వృక్షార్చన కార్యక్రమం



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16:జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో లక్ష్య వృక్షార్చన కార్యక్రమం టిఆర్ఎస్ నాయకులు ఆదివారం నిర్వహించారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మొక్కలు నాటారు టిఆర్ఎస్ హయంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని నాయకులు నినాదించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, జనార్ధన్ ,చంద్రశేఖర్ పాల్గొన్నారు

## రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు




జగిత్యాల ఫిబ్రవరి 16(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):మంచిర్యాల జిల్లా జన్నారంలో లయన్స్ క్లబ్ రీజన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ భాగంలో భాగంగా కుంభమేళ విశిష్టతను ప్రదర్శించిన రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ను రీజన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అందుకున్నారు. ఉత్తమ కార్యదర్శి,కోశాధికారిగా కడకుంట్ల నరేష్,కట్ల నర్సయ్య,ఉత్తమ లయన్ దంపతులుగా మ్యాకల అనురాధ రమేష్ అవార్డులను అందుకున్నారు. 2024 -25 సంవత్సర లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలక్ను గుర్తింపుగా అవార్డులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి,ఆడేపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,పారిపెల్లి శివ ప్రసాద్, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల ఆనందం

గుండాల, తెలంగాణ పత్రిక:మండల పరిధిలోని తుర్కల షాపూర%శీ% గ్రామ రైతులుబిక్కేరు వాగు ద్వారా మోత్కూర్ -వంగాల వాగులో నీరు రావడం తో తమ పంట పొలాలకు సకాలంలో సాగునీరు అందించారని రైతులు అలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందంతో ఉప్పొంగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు ఎండాకాలంలో వాగు రావడంతో తమ పంట పొలాలను ఆదుకున్నారని కొన్ని సంవత్సరాలుగా ఎండాకాలంలో నీళ్లు ఎప్పుడూ రాలేదనిరైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన లింగస్వామి, నరముల సోమన్న , కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### సదాశివపేట మండలంలోని నిజాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 16) ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ యొక్క ఉపాధ్యాయులను అందర్నీ పాఠశాలకు ఆహ్వానించి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్టుగా నాటి విద్యార్థులు నేడు పెద్ద పెద్ద స్థానాలలో ఉన్నా కూడా మాకు మాత్రం విద్యార్థులేనన్నారు. పురవిద్యార్థులు తమ యొక్క ఉపాధ్యాయులకు పాదయాభివందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం నిజాంపూర్ కొత్త కాలాని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణకు నంది అవార్డు వచ్చిన సందర్భంగా వారిని పూర్వపు విద్యార్థులు అందరూ కలిసి నిజాంపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ నాడు మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల వల్లనే నేడు మేము ఉన్నత స్థాయికి ఎదిగి మా తల్లిదండ్రులకు మా ఊరికి చక్కని పేరు తీసుకొచ్చామన్నారు. నేటి ఉపాధ్యాయుడు రామకృష్ణ సార్ కు నంది అవార్డు రావడం ద్వారా మా నిజాంపూర్ గ్రామం కూడా రాష్ట్రస్థాయిలో పేరు పొందడం చాలా



గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి మాజీ ఎంపిటిసి, శేఖర్, సత్యనారాయణ, భూపాల్, గోపాల్, విట్టల్ రెడ్డి, ప్రవీణ్, ఎల్లయ్య, అఫ్జల్ పాషా, ప్రభాకర్, సాయిల్, గఫార్, అంబాదాస్, ఎల్లయ్య, ప్రకాష్, సత్యానందం, లక్ష్మయ్య, పెంటయ్య, నైముద్దీన్, అలీముద్దీన్, ముజఫర్, శ్రీనివాస్, మొగులయ్య, అనిత, బాలప్రభ, వెంకటాశుభలక్ష్మి, యాదమ్మ ,వసంత, సునీత, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనని ఫౌండేషన్ మరియు వెల్నెస్ హాస్పటల్ వారి సమక్షం లో ఉచిత మెగా వైద్య శిబిరం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 16):ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామంలో జనని ఫౌండేషన్ మరియు గ్రామ పెద్దల అద్వార్యం లో సంగారెడ్డి వెల్నెస్ హాస్పటల్ వారి సమక్షం లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలందరూ మరియు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ క్యాంపులో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు ఈసీజీ షుగర్ బిపి తదితర వైద్య పరీక్షలు చేసుకోనివెల్నెస్ హాస్పిటల్ డాక్టర్స్ కు చూపించుకొని డాక్టర్స్ సలహాలు సూచనలు తిస్కున్నారు మరియు ఉచితంగా మందులు కుడా ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యాక్రమాన్ని యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ గారి చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు ఇట్టి కార్యక్రమములో పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు డాక్టర్ జాన్ శ్రీకాంత్ బర్ధిపూర్ మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ శ్రీకాంత్ రెడ్డి రాంపూర్ ప్రకాష్ దేవపుత్ర రాజేందర్ గ్రామ పెద్దలు నందు పాటిల్ దప్పూరు సంగమేష్ నర్సింహారెడ్డి ప్రవీణ్ పాటిల్ వీరన్న పాటిల్ కిందోడ్ల నర్సింలు వై నగేష్ ఎం విష్ణు సిహెచ్ నర్సింలు కుపేందర్ సి హెచ్ మాణయ్య సి మొగులప్ప,సి సుబాకర్ సి రాజు కుమార్ సి నర్సిమ్లు అంబేద్కర్ టి యాదుల్ సి ప్రకాష్ తధితరులు పల్గొన్నారు ఇట్టి



కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జనని ఫౌండేషన్ చైర్మన్ చింతలగట్టు శివరాజ్ గారు మాట్లాడుతు తనవంతుగా గ్రామ ప్రజలకు మంచి వైద్యాన్ని వెల్నెస్ హాస్పిటల్ ద్వారా ఒక రోజు ఉచిత వైద్య శిబిరం నీ ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచన ద్వార ఇట్టి కార్యక్రమాన్ని ఎర్పాటు చెయ్యడం జరిగింది అని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమన్ని సద్వినియోగించుకుని విజయవంతం చేసిన మండల మరియు గ్రామ పెద్దలకు యువకులకు మహిళలకు చింతలగట్టు శివరాజ్ గారు కృతజ్ఞతలు తెలియజేసారు

## నిరుపేద మృతురాలి కుటుంబానికి 40 వేల నగదు అందజేత ఐకమత్యంతో నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న దాతలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని, అయోధ్యాపురం గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన, గుండెపాక సుగుణ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ.. మృత్యుతో పోరాడుతూ, ఇటీవల మృతి చెందారు. ఈమెకు కూతురు అనిత, కుమారుడు వెంకటేష్ లు ఉన్నారు. కూతురికి వివాహం కాగా, తల్లి అకాల మరణంతో ఒంటరైన వెంకటేష్. ఏ అండ ఆధారం లేని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనే దృక్పథంతో, అయోధ్యాపురం గ్రామానికి చెందిన కొంతమంది యువకులు మంచి ఆలోచనతో, ఒక తాత్కాలికమైన గ్రూపును ఏర్పాటుచేశారు. ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని రిక్వెస్ట్ లు పెట్టి, దాతలకు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో, వెంటనే స్పందించి దాతలు తమ శక్తి మేరకు, గ్రూపు అడ్మిన్ కు ఫోన్ పే ద్వారా, తమ ఆర్థిక సహాయాన్ని అందించారు. అలా సేకరించిన 40,000 వేల రూపాయలను, ఆర్థిక సహాయం అందించిన కొంతమంది దాతల ఆధ్వర్యంలో, నగదును మృతురాలు కుటుంబానికి చెందిన అనిత వెంకటేష్ లకు అందించారు. ఒక్కొక్క వాన చినుకు, వరదై చెరువు నిండినట్లుగా, దాతలు అందించిన చిరు ఆర్థిక సహాయమే, ఆ కుటుంబానికి అండగా నిలవడం, ఆర్థిక సహాయం చేసిన అందరి ఐక్యమత్యమే దీనికి కారణమని, అంతేకాకుండా అయోధ్యాపురం లోని కాకతీయ యూత్ క్లబ్ ద్వారా 5000 ఆర్థిక సహాయం. మరికొంత మంది స్వయంగా స్పందించి నేరుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. మరికొందరు బియ్యాన్ని అందించిన దాతలు అందరిని, అయోధ్యాపురం గ్రామ ప్రజలు అభినందించారు. ఇదేవిధంగా ముందు ఆపదలో ఉన్న, నిరుపేద కుటుంబాలకు యువతరం అండగా నిలవాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్గి సారంగం, పొగాకు వెంకటేశ్వర్లు, కంకటి ముక్తేశ్వర్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, పడిగే మంగయ్య దొర, భీమగాని వీరేశం గౌడ్, పోరాండ్ల వెంకటేష్, పర్వతోజ్ వంశీకృష్ణ, బాషికాల సుధాకర్, బాషికాల సంజీవ, బాషికాల పెద్దబాబు, బాషికాల అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మల్లాపూర్ ఫిబ్రవరి 16 2025 (తెలంగాణ పత్రిక) మండలం లోని రాఘవపేట గ్రామం లో జరిగిన బీజేపీ నాయకుల సమావేశములో వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్య కర్త పనిచేయాలనిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమారు కోరారు. బీజేపీ నాయకులు అనుప గంగాధర్ గారి కుమార్తె వివాహానికి మల్లాపూర్ మండలం రాఘవపేట్ గ్రామంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు ముద్దం సత్యనారాయణ గౌడ్,దేశెట్టి భూమేష్,బీజేపీ, బిజె వైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 12వ వార్షికోత్సవం

నార్సింగి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో 12వ వార్షికోత్సవం ప్రిన్సిపల్ నరేందర్ గౌడ్,అధ్యాపక బృందం ల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి జరగబోయే వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అత్యుత్తమ ఫలితాలను పొందాలని, గత ఏడాది వార్షిక పరీక్షలలో ఫలితాలలో జిల్లా లో ద్వితీయ స్థానంలో నిలిచిన కళాశాలను ఈ ఏడు మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఉత్తమ ఫలితాలతో ఉన్నతమైన ఉద్యోగాలు, ఉన్నతమైన జీవితాలు లభిస్తాయని అన్నారు.

ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలను పొందడానికి కళాశాల అధ్యాపక బృందం ఎల్లప్పుడూ విద్యార్థులకు తమ తోడ్పాటును అందిస్తుందని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని, విద్యార్థులు కూడా తమ వంతు కృషి పట్టుదలతో చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుంది



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 16 :శరీర ధారుడ్వం,క్రమశిక్షణతో పాటుఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో జరిగిన స్టాండర్డ్ సిటోరియా కరాటే క్లబ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ ఆల్ స్టల్స్ కరాటే పోటీలను వారు ప్రారంభించారు.సర్టిఫికేట్స్ కరాటే పోటీలలో విజేతలకు ముఖ్య అతిధులు మోడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ శిస్థీ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతమ్ శెట్టి వెంకటేశ్వర్ల,బర్రె జహంగీర్, కరాటే మాస్టర్ బాలరాజుతో పాటు సీనియర్ కరాటే మాస్టర్స్ వెంకట్,ఎర్ర జాన్సన్,ముత్యాలు,పవన్,గీత ,యాదగిరి, అంజనేయులు ,జంగయ్య, శ్రీను,సైదులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన కార్పొరేషన్ ల మాజీ ,చెర్మెన్ లు



బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా కార్పొరేషన్ ల మాజి చెర్మెన్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కులో ఈ రోజు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ సబ్యులు జోగినపల్లి సంతోష్ రావ్ గారు హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు గారు వివిధ కార్పొరేషన్ ల మాజీ చెర్మెన్ లు దేవిశ్రీప్రసాద్ వై నరోత్తం రాజు సాగర్ మఠం భిక్షపతి రజని సాయి చంద్ బాల్ రాజ్ రాకేష్ దామోదర్ గార్లు తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి







జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 16)జహీరాబాద్ పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ పి నర్సింహారెడ్డి సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి భీమయ్య హుగ్గెల్లీ రాములు ఇమామ్ పటేల్ శ్రీకాంత్ రెడ్డి అరుణ్ కుమార్ అశ్విన్ పాటిల్ ప్రతాప్ రెడ్డి కె జగదీశ్వర్ రెడ్డి చందు సునీల్ నర్సింహా యాదవ్ కిషన్ రాథోడ్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా"వరుణ్ సరిత"ల పరిణయం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 16: మండలంలోని మేచరాజు పల్లి కి చెందిన గొర్రెలు మేకల పెంపకం ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్, జిపి వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూబర్ల సాయిలు నాగలక్ష్మి దంపతుల కుమారుడు వరుణ్ యాదవ్ వివాహము సరితతో పర్వతగిరి లో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ పార్టీల నాయకులు జర్నలిస్టులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కారో బార్లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## గంభీరావుపేటలో ముందస్తు కెసిఆర్ బర్త్ డే వేడుకలు

### చిన్నారులు మొక్కలు నాటి హరిత చిరు కానుక అందించారు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కలకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని చిన్నారులతో ఆదివారం రోజున దమ్మన్నపేట శివారు లోని రోడ్డు పక్కన చిన్నారులతో మొక్కలు నాటి హరిత చిరు కానుకను కెసిఆర్ అందిస్తు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి బిఆర్ఎస్ యువజన నాయకులు ఇరిగి సందీప్ చిన్నారులు ఉన్నారు

## శివస్వాముల మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 16)జహీరాబాద్ మండలం చిరాగ్పల్లీ గ్రామంలో గోల్ల అశోక్ గారు నిర్వహించిన గృహ ప్రవేశం మరియు శివస్వాముల మహా పడి పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి గారు పాల్గొన్నారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన మెడికల్ షాపును సందర్శించిన ఎమ్మెల్యే



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణం పాత బస్టాండ్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ధర్మశాస్త్ర మెడికల్ షాపుని సందర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆ రోడ్లకు మోక్షం కలిగేనా..?



అద్దంకి, : నాడు మార్టూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు... పునర్విభజనతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ఆ గ్రామాలు అద్దంకి నియోజకవర్గం పరిధికి మారాయి. రవికుమార్ మార్టూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నామ్ రోడ్డు నుంచి మరలా నామ్ రోడ్డును కలిపే విధంగా అద్దంకి మండలం శాంతినగర్ నుండి వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం, బల్లికురవ మండలం జమ్మలమడక పల్లె, ఏలేశ్వరవారిపాలెం, వెలమవారిపాలెం, కొత్తూరు మీదుగా వి.కొప్పెరపాడు వరకు రెండు దశాబ్దాల క్రితం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు 25 కి.మీ మేర తారు రోడ్డు నిర్మాణం చేశారు. కొంతకాలానికి తారు రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పంచాయతీరాజ్ శాఖలో నిధులు లేకపోవడంతో మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ఆర్ అండ్‌బీ శాఖ పరి జమ్మలమడక పల్లె, ఏలేశ్వరవారిపాలెం, వెలమవారిపాలెం, కొత్తూరు మీదుగా వి.కొప్పెరపాడు వరకు రెండు దశాబ్దాల క్రితం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు 25 కి.మీ మేర తారు రోడ్డు నిర్మాణం చేశారు. ఆర్అండ్‌బీ నుంచి మరలా పంచాయతీరాజ్‌కు మార్పు చేశారు. వైసీపీ పాలకుల నిర్లక్ష పాపం రాకపోకలకు కూడా ఇబ్బందిగా మారింది. కొన్ని చోట్ల స్థానికులే చిన్నపాటి మరమ్మతులు, చిల్లచెట్ల తొలగింపు చేసుకోగా, ఉప్పలపాడు-మైలవరం మధ్య రోడ్డు ను చిల్లచెట్లు పూర్తి గా మూసి వేశాయి. ఉదయం, సాయం త్రం సమయాలలో ఆర్టీసీ బస్సు నడుపుతుండగా రాకపోకలకు కూడా మరింత ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం రవికుమార్ మంత్రిగా ఉండడం, రవికుమార్ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో వేసిన రోడ్డు కావడంతో ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయిస్తారన్న గంపెడు ఆశతో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు. దీనికి తోడు సార్వ త్రిక ఎన్నికల ప్రచార సమయంలో ఆయా గ్రామాలలో రవికుమార్ పర్యటించినప్పుడు గెలిచిన తరువాత మొదటి 100 రోజుల ప్రణాళికలో రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ అమలు చేసే దిశగా కచ్చితంగా అడుగులు వేస్తారనే ఆశతో ఉన్నారు. 20 ఏళ్ల తరువాత అయినా రోడ్డు కు మోక్షం కలుగుతుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారు.

# సీసీ లైనింగ్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చేనా..?

గుర్రంపోడు :నల్గొండ జిల్లాలో 2.20 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు(ఏఎంఆర్‌పీ) ప్రధాన కాల్వకు సిమెంటు కాంక్రీటు(సీసీ) లైనింగ్ చేసే పనులకు ఈ సారైనా ప్రభుత్వం పచ్చజెండా ఊపుతుందా.. అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు కూడా పూర్తవటంతో పాటు మరమ్మతులకు సీసీ లైనింగ్ పనులు చేయటానికి కొంచెం గడువు కూడా ఉండటంతో సీసీ లైనింగ్‌కు నిధులు కేటాయిస్తారన్న ఆశలో అధికారులు, ఆయకట్టు రైతులు ఉన్నారు. ప్రాజెక్టును ప్రారంభించి పాతికేళ్లు సమీపిస్తున్నప్పటికీ ప్రధాన కాల్వ సీసీ లైనింగ్‌కు చేయటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో లైనింగ్ కోసం అధికారులను అంచనాల తయారీకి పురమాయించిన ప్రభుత్వాలు ఆ తర్వాత మొండిచేయి చూపాయి. ఈ సారి కూడా ప్రభుత్వం సూచించిన మేరకు గత జనవరిలో ప్రధాన కాల్వ ఏకేబీఆర్ తర్వాత 23.500 కి.మీ. నుంచి మూసీ ప్రాజెక్టు సమీపంలో 136.150 కి.మీ. వరకు (113 కి.మీ.) సీసీ లైనింగ్ కోసం అధికారులు రూ.471 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు తయారుచేసి పంపారు. వెంటనే నిధులు మంజూరు చేస్తారని రైతులు భావించారు. ఇప్పటి వరకు దానిని పట్టించుకోలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రధాన కాల్వలు కంపచెట్లతో నిండి బీటలు పడి అధ్వానంగా తయారయ్యాయి. సీసీ లైనింగ్ లేకపోవటంతో నీటి వృథా తీవ్ర స్థాయిలో అవటమే కాక నీటి పంపిణీ నిర్వహణ అధికారులకు పెనుభారంగా మారింది. అంచనాలు సిద్ధం చేసి పంపిన ప్రాజెక్టు అధికారులు ఈసారి ప్రభుత్వం ఎలాగైనా నిధులు కేటాయిస్తుందని, వేసవిలో సీసీ లైనింగ్ పనులు పూర్తిచేస్తామని భావించారు. కానీ లోక్‌సభ ఎన్నికలు రావటంతో కాస్త ఆలస్యంగానైనా నిధులు కేటాయిస్తారని ఆశాభావంతో ఉన్నారు. ఇప్పటికిప్పుడు నిధులు కేటాయించినా



నీటిని విడుదల చేసేలోగా సీసీ లైనింగ్ పనులు పూర్తయ్యే అవకాశాలు సగమే ఉన్నాయంటున్నారు. ఒకవేళ వర్షాలు ఆలస్యమైతే సీసీ లైనింగ్ ఈసారే పూర్తిచేసే అవకాశం లేకపోలేదని అధికారి ఒకరు చెప్పారు. ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వపై మొత్తం 55 చిన్న పెద్ద మేజరు కాల్వలు ఉన్నాయి. వాస్తవానికి వాటికి కూడా సీసీ లైనింగ్ చేయాలి. ఇప్పటి వరకు డి-5 నుంచి డి-16, 17 వరకు కాల్వలకు తొలి రెండు మూడు కిలోమీటర్లు సీసీ లైనింగ్ చేసుకొచ్చారు. ఆ తర్వాత వదిలేశారు. అవి కూడా స్థానిక గుత్తేదార్ల ఒత్తిడో, రైతుల డిమాండుతోనో అక్కడి అధికారులు కాల్వల నిర్వహణ నిధులను ఖర్చుచేసి సీసీలైనింగ్ వేసినట్లు తెలుస్తోంది. మిగతా వాటికి కనీసం ప్రతిపాదనలు కూడా తయారు చేయలేదు. వాటికి మరో రూ.300 కోట్లు ఖర్చయ్యే అవకాశం ఉంది. ఈ విషయమై అధికారి ఒకరు మాట్లాడుతూ గత పాతికేళ్లలో సీసీ లైనింగ్‌కే నిధులు కేటాయించలేదు. ఇక మేజర్ల సంగతి ఎలా అడుగుతామని అన్నారు.

## పాఠశాల ఇక్కడ.. విద్యార్థులు ఎక్కడివారో..?

నార్పల : మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండలంలో స్థానికంగా ఉండే నిరుపేద విద్యార్థులకు, తల్లి తండ్రి లేని అనాథ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యతగా అడ్మిషన్లు కల్పించాలని టిడిపి నాయకులు ప్రతాప్ చౌదరి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో నార్పల మండల ఎంఈఓ లు కృష్ణయ్య, నారపరెడ్డిలను కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ చౌదరి మాట్లాడుతూ పేరుకే పాఠశాల ఇక్కడ ఉందని పాఠశాలలో స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేరే తాలూకాలు వేరే జిల్లాల నుండి విద్యార్థులను ఉన్నత అధికారుల ఆదేశాలు అంటూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్చుకుంటున్నారు అని అప్పట్లో రాష్ట్ర ప్రాథమిక పాఠశాల విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలో తల్లితండ్రులు లేని విద్యార్థినీలు నిరుపేద విద్యార్థినీయులు చదువుకు దూరం కాకూడదు అన్న సదుద్దేశంతో మండలానికి ఒక కస్తూర్బా గాంధీ పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నిబంధనల మేరకే స్థానికంగా ఉండే నిరుపేద అనాథ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. కాలక్రమంలో ఈ పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణ కూడిన చక్కటి విద్యా బోధనతో పాటు అన్ని సౌకర్యాలు విద్యార్థినీయులకు రక్షణ బాగా ఉండటంతో ఈ పాఠశాలల్లో కూడా క్రమంగా పైరవీలు ప్రారం భం అయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పైరవీలు ఉంటే తప్ప కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో అడ్మిషన్లు చిక్కడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. నార్పల మండల కస్తూర్బా గాంధీ పాఠశాలకు సత్యసాయి జిల్లా నుండి పలువురు విద్యార్థులను కేటాయించారని వారికి ఎలా అవకాశం కల్పిస్తారని స్థానిక ప్రజా ప్రతినిధులు తమను ప్రశ్నిస్తున్నారని కస్తూర్బా గాంధీ జిల్లా స్థాయి అధికారులతో విద్యాధికారి కృష్ణయ్య ఫోన్లో మాట్లాడగా విద్యార్థులు ఏ ప్రాంతం వారైనా కస్తూర్బా గాంధీ పాఠశాలలలో సీట్ల కనుగుణంగా తల్లిదండ్రులు లేని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకొని ఉంటే అటువంటి వారికి ఎవరికైనా పొరపాటున సీట్లు రాకపోతే కచ్చితంగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినట్లు ఎంఈఓ కృష్ణయ్య తెలిపారు.

## తాత్కాలిక భవనాల్లోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల



దర్శి, : ఏళ్ల తరబడి దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాత్కాలిక భవనంలో నడుస్తోంది. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేకపోవటంతో ఇప్పటికీ విద్యార్థులు అరకొరగానే చేరుతున్నారు. శాశ్వత భవనాల ఏర్పా టుకు రెండు సంవత్సరాల క్రితమే స్థలం మంజూరైనప్పటికీ వైసీపీ పాల కుల నిర్లక్ష్యంతో కార్యరూపం దాల్చలేదు. దర్శి పట్టణంలో 2021లో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని భవనాల్లో ప్రారంభించారు. కళాశాలలో నాలుగు కోర్సులను ప్రవేశపెట్టారు. బీఎస్సీ(జియాలజీ)), బీఎస్సీ(కంప్యూటర్స్ సైన్స్), బీకాం(కంప్యూటర్స్ అప్లికేషన్), బీఏ(హిస్టరీ) కోర్సులు నడుస్తున్నాయి. బీఎస్సీ(కెమిస్ట్రీ) కోర్సు ఏర్పాటుచేయాల్సిఉండగా ఇప్పటివరకు ప్రారంభించలేదు. ఇంకా అద నంగా బ్యాచిలర్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు కూడా ఏర్పాటు చేయవ చ్చు. శాశ్వత భవనాలు లేక చాలినన్ని తరగతి గదులు అందుబాటులో లేక ఉన్న భవనాల్లో నడుపుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఎంతోకాలంగా నడుస్తోంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకావటంతో ఎక్కడా భవనాలు అందుబాటులో లేక తాత్కాలికంగా ఇక్కడ ప్రారంభించారు. రెండు సంవత్సరాల్లో శాశ్వత భవనాలు నిర్మిస్తామని ఆసందర్భంగా వైసీపీ పాలకులు చె ప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. ఇ ప్పటివరకు అడుగు ముందుకు పడలేదు. ప్రస్తుతం కళాశాలలో నాలుగు కోర్సుల్లో కేవలం 300 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మొత్తం 540 మంది వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ వనరులు లేకపోవటంతో పూర్తిస్థాయిలో విద్యార్థులు చేరటంలేదు. కీలకమైన బీఎస్సీ(కెమిస్ట్రీ) కోర్సు అందుబాటులో లేకపోవటంతో అనేకమంది విద్యార్థులు ఇతర ప్రాంతాల కు వెళ్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుడతారని దర్శి ప్రాంత ప్రజలు ఎం తో ఆశతో ఎదురుచూస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్య తలు నిర్వహిస్తున్నందున త్వరలో ఖచ్చితంగా నిధులు విడుదల అవుతా యనే విశ్వాసంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం!



సిద్దిపేట : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలను పర్యవేక్షించే బాధ్యతను ప్రత్యేకాధికారులకు అప్పగించారు. వివిధ శాఖలకు చెందిన మండల, డివిజన్ స్థాయి అధికారులనే 'సర్పంచ్'ల స్థానంలో తాత్కాలికంగా నియమించారు. జిల్లాలోని 499 గ్రామాలు ప్రస్తుతం ఈ స్పెషలాఫీసర్ల చేతుల్లోనే భద్రంగా ఉన్నాయని అటు ప్రభుత్వం, ఇటు ఉన్నతాధికారులు భావిస్తున్నట్లున్నారు. కాని, వాస్తవిక పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రత్యేకాధికారులు చుట్టపుచూపుగా సందర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కొత్త బాధ్యతను పలువురు అధికారులు తలకు మించిన భారంగానే భావిస్తున్నారనే చర్చ కొనసాగుతోంది. జిల్లాలోని 499 గ్రామ పంచాయతీలకు 2019 జనవరి నెలలో మూడు దశలుగా ఎన్నికలు జరిగాయి. ఐదేళ్ల పదవీకాలం అనంతరం గడిచిన ఫిబ్రవరి 1వ తేదీన వీరి గడువు పూర్తయ్యింది. వెంటనే ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో పంచాయతీల పాలన కుంటుపడొద్దని భావించి ప్రత్యేకాధికారులను నియమించారు. తమ శాఖాపరమైన బాధ్యతలను చూసుకుంటూనే గ్రామ పంచాయతీల పర్యవేక్షణను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రత్యేకాధికారులకు ఉత్తర్వులు అందజేసి నాలుగు నెలల సమయం దాటింది. గ్రామ పంచాయతీల ఇన్‌చార్జి బాధ్యతలను మొక్కుబడిగా నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. తమ మాతృశాఖల పనిని కొనసాగిస్తూ అదనంగా ప్రత్యేకాధికారులుగా పర్యవేక్షించడానికి తటపటాయిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ అధికారుల్లో కొందరికి మాత్రమే గ్రామస్థుల మన్ననలు అందుతుండగా.. మెజారిటీ శాతం అధికారులు నామమాత్రంగా వ్యవహరిస్తున్నారే ఆరోపణలు మిన్నంటాయి. వారానికి, పది రోజులకు ఒకసారి గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వచ్చి సంతకాలు చేసి వెళ్లడమే తప్ప గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి ఆరా తీసిన పరిస్థితే లేదన్నట్లుగా తెలుస్తోంది. పారిశుధ్యం, వీధిలైట్లు, నీటి సరఫరా లాంటి కనీస వసతుల నిర్వహణపై గ్రామంలో పర్యటించేంత సమయం కూడా పలువురికి ఉండడం లేదు. స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శితో కలిపి వీరికి జాయింట్ చెక్‌పవర్ ఉంది. ప్రత్యేకాధికారి సంతకం చేస్తేనే ఏవైనా బిల్లులు డ్రా చేసుకునే వీలుంటుంది. వీధిలైట్లు, నీటిసరఫరా, ఇతర పనుల మరమ్మతులకు సంబంధించి దృష్టిపెట్టకపోవడంతో సమస్యలు పేరుకుపోతున్నాయి. గ్రామాల్లో కొట్టొచ్చి నట్లు కనిపించే ప్రధాన సమస్య ఏదైనా ఉందంటే అది పారిశుధ్య లోపమనే చెప్పాలి. పారిశుధ్యం సక్రమంగా ఉంటేనే పల్లెలు ఆహ్లాదంగా, ఆరోగ్యంగా ఉంటాయి. లేదంటే ప్రజల చుట్టూ రోగాలు అలుముకుంటాయి. వర్షాకాలం సమీపించడంతో గ్రామాల్లో ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేయలేదు.

## రహదారులనూ..వదలని అక్రమార్కులు..?



గాండ్లపెంట: అడ్డు చెప్పేదెవరంటూ అడ్డదిడ్డంగా అక్రమార్జనకు పాల్పడ్డారు. మొన్నటి వరకు గుట్టలు, వంకలు, వాగులు కనిపిస్తే చాలు.. ఇష్టారాజ్యంగా తవ్వేశారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించారు. మట్టిని తరలించి సొమ్ము చేసుకున్నారు. పాలనా సమయం ముగిసి, ప్రభుత్వం మారుతున్నా ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారేమో.. వైకాపా నాయకులు గుట్టలు చదును చేసి, రహదారులను దున్నేసి పొలాల్లో కలిపేసుకుంటున్నారు. కదిరి నియోజకవర్గంలోని తలుపుల, గాండ్లపెంట మండలాల్లోని పలుచోట్ల దర్జాగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు అలుసుగా మారిందని ప్రజలు చెప్పుకొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో శ్రద్ధ చూపాలని కోరుతున్నారు. నూతనకాలువ నుంచి పొలతలవాండ్లపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా మూడేళ్ల కిందట ఉపాధి నిధులతో మొక్కలు నాటాం. వాటి సంరక్షణ బాధ్యత కూడా ముగిసింది. ఆ తరువాత అవి పంచాయతీ కిందకు వెళతాయి. వాటిపై పంచాయతీ అధికారులకే పూర్తి బాధ్యత ఉంటుంది. అయినా వీటిపై పరిశీలించి చర్యలు తీసుకొంటా. సిమెంటు రోడ్డువరకు కాలువను తీసినట్లు మాదృష్టికి రాలేదు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటాం. 'నూతనకాలువ వద్ద వైకాపాలోని మరో నాయకుడు తన పొలానికి నష్టం జరుగుతుందని రోడ్డువరకు గొయ్యినే తవ్వేశాడు. బొల్యాణిచెరువు ఊటనీరు పొలంలోకి వస్తాయని దారి స్థలంలో సిమెంటు రోడ్డు వరకు లోతు కాలువను తీశాడు. పలు గ్రామాలకు వెళ్లే ఈదారిలో ఎదురుగా వాహనం వస్తే పక్కకు వెళ్లడానికి ప్రమాదమేనని వాహన చోదకులు చెబుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని స్వార్థానికి వాడుకోవటంతో జనానికి ఇబ్బందిగా మారింది.

## తారురోడ్డు నిర్మాణానికి ఇంకెన్నాళ్లు..?



బంగారుపాళ్యం:రోడ్డు సమస్య పరిష్కరిస్తామని గత ఎన్నికల వేళ కాంగ్రెస్, వైకాపా నేతలు ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి. ఫలితంగా లక్ష్మీపురం, నాగాలిండ్లు, ఎగువకంతల చెరువు, ఎగువ కంతల చెరువు దళితవాడ ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ ఎడాది కీరమందలో జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ తెదేపా ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు ఎగువకంత చెరువు రోడ్డు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆపై ఇటీవల ఆయన ఈ రోడ్డును సందర్శించారు. దీంతో సమస్య పరిష్కరమవుతోందని ప్రజలు ఆశగా ఉన్నారు. ఎగువకంతల చెరువు నాగాల ఇండ్లు, లక్ష్మీపురం గ్రామాలకు దశాబ్ద కాలంగా రోడ్డు లేక ప్రజలు రాకపోకలకు అవస్థలు పడేవారు. గతంలో తెదేపా ప్రభుత్వం చేపట్టిన పల్లెనిద్రలో భాగంగా నాటి కలెక్టర్ రావత్ ఆ గ్రామంలో బసచేసి గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. తాము పండించిన కూరలు పలమనేరు, చిత్తూరు మార్కెట్‌లకు తీసుకెళ్లడానికి రోడ్డు లేక తిప్పలు పడుతున్నామని వారు ఆయనకు విన్నవించగా రోడ్డు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆపై అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తారు రోడ్డు ఏర్పాటుకు రూ.కోటి మంజూరు చేసింది. దీంతో రాగి మానుపెంట క్రాస్ నుంచి కోలావారిఇండ్లు, లక్ష్మీపురం వయా కంతలచెరువు వరకు తారు వేశారు. ఎగుకంతల చెరువు గ్రామానికి వెళ్లే మార్గంలో రెండు కిమీ మేర అటవీ ప్రాంతంలో రోడ్డు వేయడానికి ఆ శాఖ అధికారులు అడ్డు చెప్పడంతో పనులు నిలిచాయి. అటవీశాఖ అధికారుల అభ్యంతరంతో నిలిచిన తారురోడ్డు పూర్తి చేయాలని గడపగడపకు మన ప్రభుత్వం, గ్రామసభలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజలు విన్నవించారు. తమ ఇబ్బందులను ఎమ్మెల్యేలు రవి, సునీల్‌కుమార్, బాబుకు మెరపెట

## అర్హులైన పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేయాలి..

సూర్యాపేట :జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని,మాపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు,వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి లో కలెక్టర్ కి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలకు మా పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలేసి అనేక నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని పోరాటం చేస్తుంటే 2022లో కొందరు గత అధికార పార్టీ నాయకులు మాపై, మహిళలపై దాడులు చేయించి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రెడ్డి కమిటీ హాల్ కు రాస్తే నోరు విప్పని వారు, పట్టాలు వస్తాయి అనే ఉద్దేశం తోటి కొందరు రాకుండా అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ మా మీద మా పార్టీ మీద చెడు ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ విషయమై ఎంక్వయిరీ చేయించి మా పైన చెడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన ఎంక్వయిరీ చేయించి అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. కలెక్టర్ గారు స్పందించి చెడు ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని,త్వరలోనే అర్హులైన వారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## కుల సర్వేలో పాల్గొనని వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు మరో అవకాశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 16:– మరోసారి అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. కుల సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకునేందుకు నిన్నటి నుంచి (ఆదివారం) ఈనెల 28వ తేదీ వరకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ తమ గ్రామపంచాయతీ, ఎంపీడీవో, కార్యాలయాల్లో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో తమ వివరాలను సంబంధిత ఫారములలో నింపి అధికారులకు అందజేయవచ్చునన్నారు. సర్వేలో పాల్గొనని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సర్వేపై సందేహాలు ఉంటే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 63056 46600 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కమిషనర్లు మారినా.. సమస్యలు తీరయా..!?

**- అధ్వాన్నంగా మారిన దుబ్బాక మున్సిపాలిటీ.!**
**- ఐదేళ్లుగా అనుభవిస్తున్న మురికి కుంపటి సమస్య..!**
**- బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల బాధలు వర్ణనాతీతం..!**

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక): పేరుకు మాత్రమే...స్వచ్ఛ మున్సిపాలిటీ? దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ల తీరు నిమ్మకు నీరెత్తినట్టు ఉంది. ప్రజలకు ఎల్లవేళల సేవలు అందించాల్సిన అధికారులే పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు..! దుబ్బాక మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలపై ప్రత్యేక కథనం....స్వచ్ఛ మున్సిపల్ స్వచ్ఛ దుబ్బాక అని ప్రచారానికే తప్ప ఆచరణలో లేదన్నట్టు గానే దుబ్బాక మున్సిపల్ అధికారుల తీరు కనబడుతుంది. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 258 మంది విద్యార్థినులు, 13 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల ఆవరణలో మొత్తం మురికి కాలువ, చెత్తాచెదారం, మురుగు నీరుతో కుక్కల చిందులతో, పందుల కంపుతో, దోమల పరదలతో కళకళలాడుతున్నది.....!అందువల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. 2020 నుండి సమస్యలు ఉన్నా.. కమిషనర్లు మారుతున్నారు కానీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే



తీరిక లేకుండానే వెళుతున్నారు. కొత్తవారు వస్తున్నారు కానీ ఈ సమస్య మాత్రం సంవత్సరాలు గడిచిన ఇలానే ఉంటుంది. ఇదేనా స్వచ్ఛ మున్సిపల్ అని ప్రజలు ఆశ్చర్యంగా ముక్కున వేలు వేసుకుంటున్నారు. వెనకటి సామేత ఒకటి ఉండేది "పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగి నన్ను ఎవ్వరు చూడలేరు" అన్నట్టుగా ఉంది. ఈ సమస్యపై స్వచ్ఛ దుబ్బాక అంటున్న మున్సిపల్ అధికారులు స్పందించి కదులుతారా...!? లేదా కాలయాపన చేస్తారా... అని వేచి



చూడాల్సిందే. మున్సిపల్ చట్టం ప్రకారం ప్రజారోగ్యం దృష్ట్యా తాగునీరు, మురుగునీటిపారుదల, పారిశుద్ధ్యం, అంటువ్యాధుల నిర్మూలన మొదలైనవి చట్టంలో ఉన్నా కూడా పనిచేయకపోవడం దేనికి సంకేతం...? ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ఉన్నా కూడా నిర్లక్ష్యం చేయడం పై ఆంతర్యం ఏమిటో మరి...!?

## భారత ఆహార సంస్థ లో ఫిబ్రవరి 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు




తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 16: భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ ఆదేశాల మేరకు, సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు నిర్వహించబడతాయని సంస్థ నల్గొండ జిల్లా డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా, సంస్థ పరిధి లోని డిపోలు, ఇతర కార్యాలయాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా, స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని పెంపొందించేలా ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ, సామూహిక శుభ్రత కార్యక్రమాలు, సఫాయి కార్మికులను సత్కరించడం, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి వివిధ రకాల కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా, ఉద్యోగులు ఆయా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# నా బిడ్డ ప్రాణం తీసిన వారిని శిక్షించాలి

**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోని వైనం**
**- సిపిఆర్ చేసిన ఫలితం లేదని తేల్చేసిన వైద్య అధికారి.. విజయకుమార్**
**- ఏఎన్ఎం ను కాపాడేందుకు రెండు శాఖల అధికారులు అష్ట కష్టాలు**
**- పోస్టుమార్టం నిర్వహిస్తే అంత బయటపడుతుందని భయంతో నీరుగారుస్తున్న యంత్రాంగం**
**- బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం! సామాజిక కార్యకర్తలు**

అశ్వరావుపేట ఫిబ్రవరి 16.(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని నారాయణపురం గ్రామానికి చెందిన నారదాసు రామకృష్ణ భార్య వరలక్ష్మి దంపతుల కుమార్తె( శ్రావిక) ఈనెల 4వ తారీఖు నా జలుబు నిమిత్తం రాజమండ్రి లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేసుకుంటున్నా సందర్భంలోనే పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అయిన ఏఎన్ఎం సుజాత వ్యాధి నిరోధక శక్తి టీకా వేయించాలని ఐదో తారీకు స్థానిక అశ్వరావుపేట వైద్యశాల అయిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శ్రావిక కు టీక వేయించడం మే కారణమని కేవలం జలుబు నిమిత్తం మందులు వాడుతున్న వాటికి సంబంధం లేకుండానే ప్రభుత్వ ఉద్యోగి టీకా వేయించడం వలన మరణించిందని కేవలం ప్రభుత్వ ఉద్యోగి అయిన సుజాత అతి బలవంతంగా నా పసిబిడ్డను పొట్టన పెట్టుకోవడం జరిగిందని వారిపై చర్యలు తీసుకోకుండా కొందరు అనేక రకాలుగా కాపాడేందుకు విష ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని మరణించిన పిమట దాన సంస్కారాల్లో ఉన్నందున ఆవిడపై ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో కొంచెం ఆలస్యం అయిందని ఈనెల 11 వ తారీకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సైతం ప్రభుత్వ ఉద్యోగిని కాపాడేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులైన నారదాసు రామకృష్ణ మరియు మడకం వరలక్ష్మి ఆరోపిస్తున్నారు పూర్తి ఆరోగ్యపరంగా ఉన్న తమ నాలుగు నెలల పసికందు జలుబు నిమిత్తం మందులు వాడటం జరుగుతుందని అటువంటి సందర్భంలో టికా వేయించటం జరిగిందని కేవలం ఏఎన్ఎం సుజాత టికా వేయించడం వల్ల జరిగిందంటూ ఆరోపిస్తున్నారు నిజానికి ప్రభుత్వ వైద్యశాల నందు వ్యాధి నిరోధిక టికలు కాలం చెల్లిన వి వినియోగించారేమోనని తెలుస్తుంది ఇటువంటి దానిపై ప్రభుత్వ వైద్య అధికారి అయిన విజయ్ కుమార్ సైతం తూతూ మంత్రంగా విచారణ కొనసాగించి చేతులు దులుపుకున్నారే తప్ప తమ శాఖకు సంబంధించిన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రుల అధికారుల తీరని తప్పుపడుతున్నారు




### కేసు పెట్టి రోజులు కావస్తున్న పోలీసులు నిర్లక్ష్యమా ?

వ్యాధి నిరోధక టీక వేయించడం వల్ల ప్రసిప్రాణానికి కారుకులైన ప్రభుత్వ ఉద్యోగి అయిన సుజాతను కాపాడేందుకు ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు కాకుండా ఇటు పోలీసులు సైతం అన్ని రకాలుగా కాపాడుతున్నారని కేవలం 11వ తారీకు కేసు నమోదు చేసి తమకు న్యాయం జరగాలని ఫిర్యాదు స్వయంగా సమర్పించిన మరసటరోజే పోలీస్ స్టేషన్ కి చెందిన ఓ అధికారి చర్వాణి ద్వారా మృత్యువాత పడిన శ్రావిక తండ్రి నారదాసు రామకృష్ణ కి కేసులు పెట్టుకుంటే పెట్టుకోండి అని ఏఎన్ఎం చెప్పడం జరిగిందని తెలపటం గా మారింది అప్పటి నుంచి నేటి వరకు అటువంటి ఏఎన్ఎం పై కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరంగా మారిందని సామాన్య ప్రజలకు ఈ రకమైన న్యాయం జరుగుతుందని ప్రజలంతా భారీ స్థాయిలో గుసగుసలు అంటున్నారని నష్టపోయిన మా కుటుంబాలకు కనీసం పలకరించే పరిస్థితి కూడా లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు ప్రవర్తిస్తున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేస్తే పోలీసులు సైతం వారిని కాపాడేందుకు అన్ని రకాలుగా సిద్ధపడుతున్నారని ఇది ఎక్కడ న్యాయం తెలియని పరిస్థితిలో ఉందంటూ మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులు




మృతురాలు పాప శ్రావిక..



మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులు..

రోదిస్తున్నారు. ఇప్పటికైనాఉన్నత స్థాయి అధికారులు స్పందించి పసిపాప ప్రాణాలను నలిపేసిన ప్రభుత్వ ఉద్యోగుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని నారదాసు రామకృష్ణ మడకం వరలక్ష్మి దంపతులు కోరుకుంటున్నారు.

ఇట్టి విషయం పై స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ విజయకుమార్ తెలంగాణ పత్రిక ప్రతినిధి వివరణ కోరగా మృత్యువాత పడిన శ్రావికను 98% కొనఊపిరితో ఉన్నప్పుడు స్థానిక వైద్యశాలకు తీసుకురావడం జరిగిందని ప్రస్తుతం ఆ సమయాన రాంప్రసాద్ అనే డాక్టర్ గారు సమయం కావటం వారు అందుబాటులో లేకపోవడం ఇన్చార్జిగా నేను కొనసాగుతున్న సమయం నందు ఈ ఘటన సమయంలో శ్రావికను తీసుకొని రావటం జరిగిందని చిన్నపిల్లలు కావడంతో బటనవేలుతో సిపిఆర్ చేయడం జరిగిందని అప్పటికి స్పందన లేకపోవడం గమనించడం జరిగిందని అశ్వరావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చిన్న పిల్లల విభాగానికి చెందిన డాక్టర్లు ఎవరు లేకపోవడం మృత్యువాత పడిందా లేదని నిర్ధారణ చేయలేకపోవడం కొంచెం బాధాకరంగా ఉందని మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులు పసిపాపను




మధ్యాహ్నం 12 గంటల సమయం నందు తీసుకురావడం జరిగిందని ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఆక్సిజన్ సైతం పెట్టడం జరిగిందని వేరే పిల్లల స్పెషలిస్ట్ ఆ వైద్యశాలకు తరలించమని చూసిన సైతం ఇచ్చామని తెలపడం జరిగింది

## పాలేరు నియోజకవర్గం లో పర్యటించిన మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ పాలేరు పాలేరు/ఖమ్మం : లితెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# సాయి జీనియస్ హై స్కూల్లో ఫేర్వెల్ పార్టీ సందడి

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 16. కోరుట్లలోని సాయి జీనియస్ స్కూలు యందు పదవ తరగతి విద్యార్థుల కొరకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్చి 21 నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నందున 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు దాదాపు 12 సంవత్సరాలు ఈ పాఠశాల విద్యతోపాటు, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు అందించిందని, అవి మా బావి జీవితంలో తీపి గుర్తులుగా నిలిచిపోతాయని పలువురు పదవ తరగతి విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ మధు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ మాట్లాడుతూ, జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, విషయ పరిజ్ఞానంతో కూడిన చదువు విద్యార్థులకు అవసరమని, పునఃశ్చరణ వలన విషయం చాలా బాగా గుర్తుంటుందని అనవసర భయాలను వీడి ధైర్యంగా మరియు ఇష్టంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. శ్రీ చౌకి రమేష్ సాయి జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ గారు మాట్లాడుతూ, జీవితంలోని సవాళ్ళను, సరైన పనితీరు ద్వారా ఎదుర్కోవాలని, కాలాన్ని వృధా చేయకుండా పనిచేసి ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని, ఏ రంగంలోనైనా మార్పులు అని వార్యమని, మార్పులకు అనుగుణంగా తమను తాము మలుచుకొని విజయం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులచే వ్యాఖ్యానం చేయబడిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సందేశాత్మక ఉపన్యాసాలు, డాన్స్ వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చౌకి రమేష్, ప్రిన్సిపాల్ శ్రీమతి చౌకి సుధ, ముఖ్య అతిధి శ్రీ మధు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, 9 మరియు 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.





# టియుడబ్ల్యూజే వన్ ఫోర్ త్రీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ



కొడిమ్యాల ఫిబ్రవరి 16. తెలంగాణ పత్రిక.. కొడిమ్యాల మండల టీయూడబ్ల్యూజే 143 యూనియన్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు.జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బూర్ల రమేష్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ల గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి,జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**- హాస్టల్లో మెనూ పకడ్బందీగా అమలు చేయాలి**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ మండలంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నతెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కలెక్టర్ వంట కొరకు వినియోగిస్తున్న కూరగాయలను, పప్పు దినుసులను పరిశీలించినఅనంతరం విద్యార్థినీలతో మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటున్నదా, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో మెనూ సమర్థవంతంగా



అమలవుతుందని తెలిపారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టగా విద్యా నైపుణ్యాలు మెరుగు పడుతున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.



సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు హక్కుదిక్కులేని ప్రజలేనా..?

**- జనాభా లెక్కకే పనికొస్తారా..? బొమ్మెర శ్రీనివాస్**

భద్రాద్రి కొత్తగూడెం17 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీ కులాలపై ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ కనబరుస్తున్నాయన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న ఎస్సీ కులాలను ప్రభుత్వాలు జనాభా లెక్కకు మాత్రమే ఉపయోగ పడతాయా అన్నారు..? అభివృద్ధికి నోచుకోని ఎస్సి కులాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు సగం భూభాగం వెనకబడ్డ ఏజెన్సీ జిల్లాలు ఖమ్మం,వరంగల్, అదిలాబాద్,మహబూబ్నగర్ ఉమ్మడి నాలుగు జిల్లాలు 75 మండలాలు సుమారు పది లక్షల జనాభా కలిగిన ఎస్సీ కులాల నిరుపేదలకు రాజ్యాంగపరమైన స్థానిక రిజర్వేషన్ విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ వరమైన అవకాశాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో



తీరని అన్యాయం జరిగిందని ఖండించారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు నిరక్షరాశులు,నిరుపేదల సమస్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నపాలు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపించారు.పాలన మారిన పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను నాన్ ట్రైబ్స్ గా అపనింద వేసి హక్కులకు దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలు హక్కు దిక్కులేని ప్రజలు కారని అంబేద్కర్ వారసులు భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బొమ్మెర శ్రీనివాస్ హెచ్చరించారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ...

**- జక్కంపూడి కిషోర్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి/తల్లాడబిల్లుపాడు గ్రామంలో సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీనాయకులు జక్కంపూడి కిషోర్ చేతుల మీదగా పులబాల శేషగిరి, దేవరపల్లి కృష్ణయ్య, జక్కంపూడి ఇంటి ఆవరణంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామినేని రామ అప్పారావు, సొసైటీ డైరెక్టర్ అనంత రాములు, జక్కంపూడి రమేష్, ఇంజ నరసింహారావు, రామకృష్ణ, సీతారాములు, రాజేష్ కంత్రి, షాజహాన్, జక్కంపూడి యూత్ గ్రామ యువకులు తదితరులు



పాల్గొనడం జరిగింది.

# కన్నుల పండుగగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం


తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ ,నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 16 మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సన్నిధిలో ఉన్న శివాలయంలో సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.



# బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని ఓటు వేసి గెలిపించండి...

**- బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్..**

చిగురుమామిడి,ఫిబ్రవరి16 (తెలంగాణ పత్రిక): చిగురుమామిడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథులుగా డీజే వైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ హాజరై భారతీయ జనతా పార్టీ బలపరిచిన చిన్నమైల్ అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించడం జరిగింది. అంతేకాకుండా దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ అంజి రెడ్డి మొదటి నుంచి సేవా గుణం కలవాలని తన సొంత నిధులతో అనేక స్కూళ్లకు వాటర్ ప్లాంట్ లు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించిన వారని అంజిరెడ్డి ని గెలిపిస్తే నిరుద్యోగ యువకుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ 276 బూత్ ఇంచార్జ్ పొన్నం శ్రీనివాస్ ఎమ్మెల్సీ 277 బూత్



ఇంచార్జ్ తాజా మాజీ ఉపసర్పంచ్ బుద్ధార్థి మహేందర్,బిజెపి సీనియర్ నాయకులు పెనుకుల సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బొల్లి రమేష్, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్,ముదిగిరి రాజు, బొల్లి సాయికుమార్,మల్లం సతీష్, బొల్లి అనిల్,పొన్నం శ్రీకాంత్,ముడికే భాను ప్రకాష్, మరుపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 16)జహీరాబాద్ నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు గారు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారు మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప డిఆర్యుసిసి మెంబర్ షేక్ ఫరీద్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ హాజరైన మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు తదితరులు





# షార్ట్ సర్క్యూట్ తో పెద్ద నల్లబెల్లిలో మూడు ఇల్లు దగ్ధం

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధిలో,పెద్ద నల్లబెల్లి గ్రామంలో సుమారు 12 గంటల 30 నిమిషాలకు విద్యుత్ వైర్ల షార్ట్ సర్క్యూట్తో మూడు ఇల్లులు పూర్తిగా భగ్నమైనాయి సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో కుటుంబాలు ఉన్నాయి. స్థానిక అధికారులు సందర్శించి ఈ మూడు కుటుంబాల ఆదుకోవాలని, ప్రత్యామ్నాయంగా వాళ్లకి షెడ్లు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు,



# శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ పరధిలోని మెట్టుకానిగూడలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయం కమిటీ సభ్యులు నిర్వహించిన మల్లన్న జాతరలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, బాల మల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రసన్నాంజనేయ స్వామి పునహః ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలలో ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ



కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు సుభాష్ చంద్రగౌడ్, పండరి గౌడ్, భూమాగౌడ్, బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న జి సంజీవరెడ్డి



**-ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేశ్ గౌడ్**
**-సంజీవరెడ్డి జన్మదిన వేడుకల్లో పట్నం ఐఎన్టీయూసీ నాయకులు**

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక):-ఐఎన్‌టీయూసీ జాతీయ కమిటీ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ అన్నారు.ఆదివారం నగరంలోని గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షతన సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ మాట్లాడుతూ సంజీవరెడ్డి కృషి వల్లే ప్రపంచంలోనే ఐఎన్‌టీయూసీకి ప్రత్యేకంగా గుర్తింపు వచ్చిందన్నారు.ఆయన దేశంలోని కార్మిక వర్గాలకు మార్గ దర్శకంగా నిలుస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని వివరించారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఐఎన్‌టీయూసీని నియోజకవర్గంలో బలోపేతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ నాయకులు పల్లటి భాస్కర్,ఎండీ జహంగీర్,ప్రేమ్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ జన్మదినం సందర్భంగా గ్యారా షహిద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



**- సంపూర్ణ ఆయురారోగ్యాలతో కేసీఆర్ వందేళ్లు ప్రజా జీవితంలో నిమగ్నమవ్వాలి**
**- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి**

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక ) గజ్వేల్ గ్యార షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముతవలీలకు సందల్ అందజేశారు. రెండు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు జరగగా, మతాలకు అతీతంగా ప్రజలు గ్యారా షహీద్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుండగా, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గ్యారా షహీద్ దర్గాలో మొక్కుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పార్టీ నాయకులు విరాసత్ అలీ, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, గుంటుకు రాజు, అల్తాఫ్, రియాజ్, జాఫర్ ఖాన్, వాజీద్, మోసిన్, అజీజ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జిల్లాలో విద్యాసంస్థలకి లోకల్ హాలిడే

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందో లాల్ పవార్**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 16 సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం లోకల్ హాలీడే గా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రామానుజ ఫిలసాఫికల్ ఫౌండేషన్ వారు కుట్టుమిషన్స్ అందజేత

**- ట్రస్ట్ చైర్మన్ మాచవరం.వెంకటేశ్వర్లు పంపిణి**



నర్సంపేట ఫిబ్రవరి 16సుబేదారి హనంకొండ పి ఆర్ రెడ్డి భవన్ లో ఉదయం ఏర్పాటు చేసిన రామానుజ ఫిలసాఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ అనే విధంగా లబ్ది దారులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తు గత 25 సంవత్సరాలు ఆవిర్భావం నుండి గొప్ప కృషి చేస్తున్నదనీ చైర్మన్ మాచవరం వెంకటేశ్వర్లు చెప్పారు, వారి మాటలో ప్రస్తుతం ట్రస్ట్ పరిధి విస్తృతంగా రూపొంది సమాజంలో కేవలం ధన సహాయమే కాకుండా వస్తు రూపేణా అర్హులకు సహాయం చేయడం జరుగుతుందనీ, ట్రస్ట్ కార్యవర్గం ట్రస్టీలు నిస్వార్థ సేవ చేస్తూ కేవలం వారి వారి కుటుంబ స్థితిగతి తలసారి ఆదాయం తక్కువ ఉన్నవారిని గుర్తించి వారి అవసరాలకు చేయూత గా ఉండే లక్ష్యాన్ని అట్టి సంబంధిత నాయకుల సిపారసు మేరకు లబ్ది దారులకు చేక్కులు కుట్టుమిషన్లు ఉపకారవేతనాలు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి పంపిణి చేయడం జరిగింది, ఈ క్రమంలో విద్య ఉపాధి నేర్చుకునే అర్హులకు, దీర్ఘ వ్యాధి వైద్యం చేయించుకునే వారికి స్వయం ఉపాధి పథకాలు చేపట్టే వారికి సహాయం చేయడానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందనీ రామానుజ ఫిలసాఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ గా ఉందనీ ఇట్టి పనులన్నీ ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న ఎందరో మహానుభావులకు, దాతలకు అభినందన యుక్త అభివందనాలు అని చెప్పారు, ట్రస్ట్ ఆడిట్ అనేది కూడా ఢిల్లీ ఆఫీసర్స్ పరిధిలి లో స్క్రుటిని అవుతోందని ఈ పరంపరలో భాగంగా ఈ రోజున ఆర్థిక అనారోగ్యం ఉపకార వేతన మరియు కుట్టు మిషన్ లు 10కీ పైగా, మొత్తం సుమారు 25 మందికి అవసరమైన వారికీ అందజేస్తున్నామని చెప్పారు, నర్సంపేట ట్రస్ట్ బాద్యులు రంగనాథ స్వామి మాట్లాడుతు నర్సంపేట నుండి 10 మంది లబ్ది దారులు ఉన్నారు వారికీ ఇవ్వడం ధన్యవాదాలు అని చెప్పారు, కార్యక్రమంలో హైదరాబాద్ ట్రస్ట్ బాధ్యులు పేరాంబుదురు. శుభాస్ శ్రీనాధ సూరి, సాలాగ్రామ గిరి, కురుపతి. శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రస్ట్ బాధ్యులు హరిపురం రవీంద్రనాధ్, ఎస్పీ వెంకట రమణ గిరిధర కృష్ణ టి. సత్యనారాయణ, రవి కుమార్, గోవిందం లక్ష్మీ నర్సయ్య, సునంద శిరీష నిర్మల దయాకర్ పద్మాకర్, వరంగల్ నుండి దాస్యం రంగనాధ స్వామి జనగాం నుండి కేశవపట్నం మధుసూదన్ సంతోష్ రూప హాజరయ్యారు ఆనంతరం వచ్చిన లబ్ది దారులకు చెక్కులు కుట్టుమిషన్ అందజేసినారు ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్గొన్న వక్తలు వారివారి మాటల్లో ట్రస్ట్ సేవలు కొనియాడారు అతిధులకు సన్మానం చేశారు, చివరగా ఎస్పీ వెంకటరమణ కో ఆర్డినేటర్ కమ్మనైనా భోజన విరామము అందించారు, కార్యవర్గం ట్రస్టీలు లబ్దిదారులు దృశ్యమాలికలతో పాల్గొని ముగింపు చేశారు.

# మతసామరస్యానికి ప్రతీకగా.. గజ్వేల్ గ్యారా షహీద్ దర్గా..

**- రెండు రోజులపాటు ఘనంగా ఉర్సు ఉత్సవాలు..**
**- ఉర్స్ ఉత్సవాలలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి, 16, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని గ్యారా షహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తు%శీ%ది. కుల మతాలకతీతంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు ఈ దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పురాతన కాలంలో కరువు కాటకాదులతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతూ భయంకరమైన రోగాలు ప్రబలగా, గ్యారా షహీద్ దర్గాలో ప్రార్థనల అనంతరం పరిస్థితి చక్కబడి పాడి పంటలు సమృద్ధిగా పండినట్లు ప్రచారంలో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ముత్తవల్లిల ఆధ్వర్యంలో ప్రతి ఏటా రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శని, ఆదివారం గ్యారా షహీద్ దర్గాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, గంధం, మిఠాయి, కొబ్బరికాయలు దర్గాలో సమర్పించి పాత్యహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్, నాయకులు సాజిద్ బేగ్, సమీర్, రాములు గౌడ్, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీను, అంజద్, శివారెడ్డి, నరసింహారెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, డప్పు గణేష్, కోడాకండ్ల బాలు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులని వెంటనే సస్పెండ్ చేయాలి

**- జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్**
**- మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం 10,లక్షలు ఎక్స్ గ్రేడ్ ప్రకటించాలి...**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16 వెంకటాపురం మండలంలోని ఆదివారం కొమరం భీం కాలనీలో గొండ్వానా సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర పాల్గొని మాట్లాడుతూ.ఆదివాసి విద్యార్థి సోయం వినీత్ మృతి కేవలం ఉద్యోగుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రూపాయలు గిరిజన ఆశ్రమ పాఠశాల కోసం ఖర్చు చేసినప్పటికీ ఒక ఆదివాసీ విద్యార్థి ప్రాణాలు కాపాడడంలో విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు మండలం పేరూరు ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి 8వ తరగతి చదువుతున్న,సోయం వినీత్ అనే విద్యార్థి జ్వరంతో బాధపడుతున్నప్పటికీ అక్కడ ఉన్న పాఠశాల వార్డెన్ అలాగే హెచ్ఎం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారని,కేవలం ఆశా వర్కర్ ఇచ్చిన మందులతోనే గడిపారని సరైన చికిత్స అందించలేదని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం పేరూరు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మరియు వార్డెన్ ఉద్యోగుల వల్లే ఈ మృతి జరిగినట్లు ఆరోపించారు.విద్యార్థి తల్లిదండ్రులకు జ్వరం వచ్చినప్పటికీ ఎవరికీ సమాచారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.ఆశ్రమాలకు వచ్చే నిధులన్నీ అక్కడ ఉన్న వార్డెన్లు మరియు హెచ్ఎంలు దొడ్డిదారి పట్టిచ్చి పందికొక్కుల మేస్తున్నారని,గిరిజన విద్యార్థులకు మొండి చేయి చూపుతున్నారని ఆయన మండిపడ్డారు. 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ మరణానికి హెడ్మాస్టర్ మరియు వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే అని,వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేడ్ 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిఎస్పి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే ఐటీడీఏ ఏటునాగారం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాల అన్నిటిని డిడి పర్యవేక్షించలని, డిడి పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి అనర్థాలు దారితీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్వేను సద్వినియోగం చేసుకోవాలి...

**- అదనపు కలెక్టర్ సంధ్యారాణి**



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి నిర్వహిస్తున్న సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.ఆదివారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఆయా కేంద్రాల్లో రిసర్వే లో నమోదు వివరాల తీరును, రిజిస్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వేను నిర్వహిస్తారని,ఇప్పటి వరకు కుల గణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే సర్వేలో నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవడానికి వరంగల్ నగర వ్యాప్తంగా 3 ప్రజా పాలన సేవా కేంద్రాలైన పోచమ్మ మైదాన్ ఈ-సేవా కేంద్రం, కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్ కేంద్రం, కరీమాబాద్ ఈ సేవా కేంద్రంలలో, నర్సంపేట తహసిల్ కార్యాలయంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిడబ్ల్యూఎంసీ వరంగల్ పరిధి లోని అన్ని వార్డులలో, నర్సంపేట మునిసిపల్ వార్డుల్లో స్వచ్ఛ ఆటోల, టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ఆయా వార్డులలో ఇంకను కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారిని ప్రోత్సహించాలని. సంధ్యారాణి అధికారులకు సూచించారు. లేదా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040-211111111 కి ఫోన్ చేసి కూడా నమోదు చేయవచ్చని, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. లేదా ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా %ఫ్త్రజూం://ంవవవజూ౨ంబతీజవ౨.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% సైట్ లో నింపి సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో ఇవ్వవచ్చని అన్నారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదనవు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బల్దియా రెవిన్యూ అధికారి షాజాదిబేగం, పర్యవేక్షకులు హాబీబుద్దిన్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# కీలు కత్తి నరసింహ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక):-ఆదిభట్ల మున్సిపాలిటీలోని మంగళపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీలు కత్తి నరసింహ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని సంతాపం తెలియజేసారు.అలాగేవారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు వారి పిల్లలను అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు.



## పేరూరులో విషాదం....



**- ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సోయం వినీత్ మృతి**

తెలంగాణ పత్రిక వాజేడు ఫిబ్రవరి 16ఆడుతూ పాడుతూ అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డ మృతి చెందడంతో ఆ కుటుంబం లో విషాదచాయలు అలుముకున్నాయి. ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సోయం వినీత్ 14 సంవత్సరాలు అనే విద్యార్థి పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం నుండి జ్వరంతో బాధపడుతున్న విద్యార్థిని పాఠశాల సిబ్బంది వార్డెన్ పట్టించుకోకపోగా ఇంతలో సెలవులు రావడంతో ఇంటికి పంపించారు. శనివారం తీవ్ర అస్వస్థకు గురైన విద్యార్థిని బంధువులు అంబులెన్స్ సహాయంతో ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు .పరిశీలించిన వైద్యులు విద్యార్థి చనిపోయాడని తెలపడంతో గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి. ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న విద్యార్థిని పాఠశాల సిబ్బంది పట్టించుకోకపోవడంతో నె విద్యార్థి మరణించాడు అని ఆగ్రహించిన బంధువులు ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. విద్యార్థికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఈ నిర్లక్ష్యానికి కారణమైన సిబ్బందిని వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు

# విద్యా సంస్థలను కాపాడుకోవడం కోసమే రాజకీయాల్లోకి నరేందర్ రెడ్డి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-16 కాంగ్రెస్ కు అభ్యర్థులు లేక అరువుతెచ్చుకున్నారుపట్టభద్రులు,ఉపాధ్యాయులను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీనిగెలిపించాలి.రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్.కాంగ్రెస్ కు అభ్యర్థులు లేక నరేందర్ రెడ్డి ని అరువు తెచ్చుకున్నారని, విద్యాసంస్థలను కాపాడుకోవడం కోసమే నరేందర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని,రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మన్ ఆరోపించారు.. ఆదివారం ఆదివారం జిల్లా కేంద్రంలోని బీ జే పీ జిల్లాకార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులను, ఉపాధ్యాయులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని పట్టభద్రుల ఎన్నికలలో అభ్యర్థిని అరువు తెచ్చుకొని బరిలోకి దింపాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దరిదాపుల్లోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికలతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటాయని, ప్రజలు మార్పు కోరుకున్న సందర్భంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు అమలు కానీ హామీలను ఇచ్చి ఊహించని రీతిలో అధికారంలోకి వచ్చారన్నారు. ఐదు నెలల లోపే ప్రజల నుండి వ్యతిరేకత మొదలైందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 17 స్థానాలు పోటీ చేస్తే 8 స్థానాలు మాత్రం గెలిపించి రాష్ట్ర ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. విద్యార్థులు డిగ్రీ పట్టా పొంది ఉద్యోగాలు రాక నిరుద్యోగులై రోడ్ల పైన తిరుగుతున్నారని, ఉద్యోగులకు ఇచ్చిన మాట సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చేయలేదని, డి ఏ లు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పెంచాలని, ఒక్కసారి మాత్రమే పెంచి, ఐదు సార్లు ఎగ్గోట్టారన్నారు. పిఆర్సి ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు.ప్రశ్నించే గొంతుక బిజెపి పార్టీ అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ఉద్యోగులకు నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాని రేవంత్ రెడ్డి మోడీ కులంని తెరపైకి తెచ్చి గ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.ప్రపంచ స్థాయిలో మోడీని గౌరవిస్తుంటే, మోడీ కులం గురించి మాట్లాడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చుకున్నారన్నారు. అగ్రవర్ణాల కులాలు, బీసీలు మోడీకి ఓటేయాలని చెప్పకనే చెప్పారని, ఈ పరిణామం బిజెపికి కలిసి వస్తుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచానికి దిక్సూచిలా ఉన్నారని ఆయన గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపాలని కోరారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ప్రజల అభ్యున్నతి కోరే పార్టీ బిజెపి అని అన్నారు.రాష్ట్రంలో కులగణన చేపట్టిన రేవంత్ సర్కార్ విఫలమయ్యారని, బీసీలకు అన్యాయం చేశారని, బీసీలకు రావలసిన రిజర్వేషన్ లో కోత విధించి 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం బీసీలకు అన్యాయం చేయడమే అన్నారు. ముస్లింలనుంచి రాష్ట్రానికి ఎంత రాబడి వస్తున్నది, హిందువుల నుంచి ఎంత రాబడి వస్తున్నది అని సర్వే చేసి తేల్చాలన్నారు. పాతబస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేసే దమ్ము ప్రభుత్వానికి లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బోధన్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మ దీక్ష రక్ష కార్యక్రమంలో శివశక్తి జాతీయ



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 ధర్మ దీక్ష రక్ష కార్యక్రమంలో శివశక్తి జాతీయ అధ్యక్షులు కరుణాకర్ సుగుణ గారితో శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు జహరాబాద్ మండలం అధ్యక్షులు ఎం పల్లి సంగమేశ్వర్ మండల సహాల సలహాదారు జి నర్సింలు రంజాన్ జైపాల్ కలవడం జరిగినది

## ప్రసన్నాంజనేయ స్వామి పునహః ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహెూత్సవాలలో ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు సుభాష్ చంద్రగౌడ్, పండరి గౌడ్, భూమాగౌడ్, బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదం..

**- మృతులను ప్రకాశం జిల్లా వాసులుగా గుర్తింపు**
**- కారును ఢీకొన్న లారీ**
**- పల్నాడు జిల్లా నెమలిపురి వద్ద ఘటన**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం నెమలిపురి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. లారీ కారును ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మృతులను ప్రకాశం జిల్లాకు చెందిన షేక్ నజీయా, ఆమె కుమారులు నూరుల్లా, హబీబుల్లాగా గుర్తించారు.వీరు హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి కారులో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణలో బీసీ కులగణనా సాహసోపేతం

**- టేకుల సోమవారం మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 16. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామం లో రేకల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో కులగలనా సహసోపేతం. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చరిత్ర ఆత్మకంగా నిలుస్తుందని. పదేళ్ల పాలనలో బీసీ వాళ్లను పట్టించుకోని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, ఇకనైనా అసత్య ప్రచారాలు, సోషల్ మీడియాలో తప్పుడు మెసేజీలు మానుకొని అభివృద్ధి లో పాలుపంచుకోవాలని మాట్లాడినారు .

## లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





పాలకుర్తి ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం చెన్నూరు జడ్.పి. హైస్కూల్ లో ఆదివారం లయన్స్ క్లబ్జనగామ %డ%చెన్నూరు లయన్స్ క్లబ్ కారుపోతుల వేణు అధ్యక్షతన జనగామ లయన్స్ కుందూరి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైఉచిత వైద్య మెగా శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ కార్నర్ బిక్షపతి నేతృత్వంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు సంబంధించిన పలు రకాల వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో వైద్య సేవలను ఏర్పాటు చేశామన్నారు. క్యాన్సర్ గుండె సంబంధిత టుడికో పరీక్షలు లివర్ స్కానింగ్ అలాగే ఆర్థోపెటిక్ దంత కంటి పరీక్షలు బిపి షుగర్ అన్ని రకాల వైద్య పరీక్షలు దాదాపు 1000 నుండి 1500 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు తో పాటు 50 లక్షల విలువగల స్కానింగ్ లు చేసి ఉచిత మందులను అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ భాస్కర్ రెడ్డి బజ్జూరి వేణు హరి కిషన్ రెడ్డి రమణారెడ్డి క్లబ్ కార్యదర్శి కారుపోతుల వెంకటయ్య కోశాధికారి పుస్కూరి రమేష్ జనగాం క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి చెన్నూరు క్లబ్ సభ్యులు నారగని ప్రభాకర్ పోతుగంటి నర్సయ్య జంపాల అంజయ్య దంతమల్ల గణేష్ మూల మహేష్ నంగునూరి సోమన్న కారుపోతుల శ్రీనివాస్ మాదాసు హరీష్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీరామగిరి"శ్రీరామ భక్త మండలి ఘనత..

**- తిరుమల భక్తులను అలరించిన సంకీర్తనలు**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 16: తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం ఆదివారం నిర్వహించిన హరినామ సంకీర్తనలలో మండలంలోని శ్రీరామగిరి శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితి శ్రీ రామభక్త మండలి కళాకారులు పాల్గొన్నారు.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రజా వైద్యులు ప్రముఖ కళాకారులు డా.ఆదూరి కళాధర్ రాజు ఆధ్వర్యంలో కవి,రచయిత,ప్రాచీన జానపద కళాకారుడు బొమ్మిడి వినోద్ రెడ్డి తో పాటు కళాకారులు ఆలపించిన అఖండ హరినామ సంకీర్తనలు,రామాయణ మహాభారతాలలోని ఘట్టాలను ప్రాచీన భారతీయ పాటలుగా మలచి గానం చేసిన సంకీర్తనలు, భజనలు తిరుమల భక్తులను అలరించాయి.కళాకారులు పోరండ్ల ఉప్పలయ్య,ఎన్.కొరుమల్లు,కారం వెంకన్న,పెరుమాళ్ళ వెంకన్న పాల్గొన్నారు.

## మేడ్చల్ లో దారుణం... నడిరోడ్డుపై యువకుడి హత్య

హైదరాబాద్ శివారు మేడ్చల్ లో ఇవాళ పట్టపగలే దారుణం జరిగింది. దుండగులు నడిరోడ్డుపై ఓ యువకుడిని హత్య చేశారు. అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి అంతమొందించారు. హత్య అనంతరం ఇద్దరు దుండగులు అక్కడ్నించి పరారయ్యారు.హత్యకు గురైన యువకుడిని ఉమేశ్ (25) గా గుర్తించారు. కుటుంబ వివాదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మద్యానికి బానిసైన సొంత తమ్ముడే హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఉమేశ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఘటన స్థలిలో మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ

## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. ఆదివారం వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

**- వారం రోజులుగా ఇదే పరిస్థితి అంటూ వ్యాపారుల ఆవేదన**
**- అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గని వైనం**
**- మటన్, చేపలకు పెరిగిన డిమాండ్**

- బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు ఈ రోజు మాత్రం వెలవెలబోతున్నాయి. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు.ప్రజల్లో బర్డ్ ఫ్లూ భయం పెరుగుతున్నా చికెన్ ధరల్లో మాత్రం మార్పు కనిపించడంలేదు. కిందటి వారం కేజీ చికెన్ రూ.220 నుంచి రూ.240 ఉండగా.. ఈ రోజు హైదరాబాద్, విజయవాడలో రూ.220, చిత్తూరులో రూ.160 కి అమ్ముతున్నారు. చికెన్ అమ్మకాలు పడిపోవడం, గిరాకీ పెరగడంతో చేపల

# ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

సుజాతనగర్ మండల్ రిపోర్టర్ ఫిబ్రవరి 16( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజక వర్గం, సుజాతనగర్ మండల కేంద్రంలోని స్టేషన్ బేతంపుడి గ్రామం నందు శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో కీర్తి ధ్వజ స్థంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని అర్చకులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆ ఆంజనేయ స్వామి దయతో గ్రామంలో అందరు శుభిష్టంగా ఉండాలని, పాడిపంటలు మంచిగా పండాలన్నారు. ఆయన్ని ఆలయ కమిటీ వాళ్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి రైల్వేస్టేషన్ గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం తాటిపల్లి లాడ్జిలో అగ్నిప్రమాదం త్రుటిలో తప్పిన ప్రమాదం

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 16 ( తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెంలో మెయిన్ రోడ్డుకు దగ్గరలో నిత్యం రద్దీగా ఉండే సూపర్ బజార్ లైన్ లో ఉన్నటువంటి హెూటల్ తాటిపల్లి రెసిడెన్సిలో ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు అగ్ని ప్రమాదం సంభవించింది అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో లాడ్జిలో ఉన్న వారందరూ దిగ్భ్రాంతితో భయాందోళనకు గురై బయటికి పరుగులు తీశారు ఉన్న సిబ్బంది హెూటల్ కస్టమర్లు అందరూ బయటకు పరుగులు తీయడంతో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పి వేశారురూమ్ లో ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగింది అని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# కారుకొండ గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలు

**-చోద్యం చూస్తున్న,రెవిన్యూ అండ్ మైనింగ్ అధికారులు.**

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, కారుకొండ గ్రామపంచాయతీలో, ఉన్నటువంటి గుట్ట అక్రమార్కులకు నిలయమైంది, ప్రతిరోజు జెసిబి తో తవ్వకాల జరిపి, ఆ తర్వాత పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతమైన ప్రదేశాలకు నిత్యము తరలిస్తుంటున్నారు, హేమ చంద్రాపురం శేషగిరి నగర్, చుంచుపల్లి ,కొత్తగూడెం, మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాలకు తరలిస్తుంటున్నారు, కానీ అధికారులు నిమ్మకు నిరీత్తినట్టుగా వివరిస్తున్నారు, ఇకనైనా ఈ మైనింగ్ ని ఆపేదెవరు లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, గత పది రోజుల నుంచి, తెలంగాణ పత్రికలో నిత్యం వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, అధికారులు చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు, ఇకనైనా జిల్లా అధికారులు, మైనింగ్ అధికారులు, రెవిన్యూ డిపార్ట్మెంట్ స్పందించి, తక్షణమే ఈ తవ్వకాలను ఆపాలని, మట్టి దందాను, చేస్తున్న దళారులను అరికట్టాలని, ఆయా ట్రాక్టర్లకు జరిమానా విధించాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు నివేదిక పంపిస్తామని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు.



# 8 వార్డు మాజీ కౌన్సిలర్ కంచర్ల జమలయ్యకి ఘనంగా పదవి విరమణ సన్మానం....

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 16( తెలంగాణ పత్రిక )కొత్తగూడెం మున్సిపాలిటీ కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ కౌన్సిలర్ పదవి తాత్కాలి వివరణ మాత్రమే కంఠంలో ప్రాణం ఉన్నంతకాలం ప్రజాసేవకే ఆటో డ్రైవర్లకు అభ్యున్నతకే పాటు పడతానని కంచర్ల జములయ్య ఆదివారం గరిపేట గ్రామపంచాయతీ పరిధిలోగల సమ్మక్క సారలమ్మ గుడి ప్రాంగణంలో కొత్తగూడెం పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం పాల్గొని సన్మానం అనంతరం వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అబ్బులు పాష బడుగు భాస్కర్కృష్ణ నరసింహ రాంబాబు భద్రం రామరాజు సమ్మయ్య లక్ష్మణ్ కిషన్ కూరగాయల శ్రీనివాస్ కొత్తూరు రవి తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ చట్టాన్ని నీరు గర్చే పనిలో సుప్రీంకోర్టు ఉంది

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పత్రిక ప్రకటన ద్వారా దోసల చంద్రం తెలియజేస్తూ తమిళనాడు ఘటన అమానుశానికి పరకాష్ట అనిదళిత విద్యార్థి బుల్లెట్ నడిపాడని రెండు చేతులు నరకడాన్ని దోసల చంద్రం తీవ్రంగా ఖండించారు బుల్లెట్ నడిపితే అంత వివక్ష చెందాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు ఇంతకుముందు ఉత్తరప్రదేశ్ లో గుర్రం ఎక్కడని ఒక పెళ్లి కొడుకును చంపేశారు ఇప్పుడు బుల్లెట్ నడిపించినందుకు ఒక విద్యార్థి చేతులు నరకడం అనేది చాలా అమానుషమైన ఘటనని... భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా ఇంకా ఇలాంటి వివక్ష చూపించడం బాధాకరమైన విషయమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని లేనిచో రానున్న రోజులలో సమాజంలో జరుగుతున్న పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఒక పక్షపాత బుద్ధితో ఎస్సీ చట్టాన్ని నీరు గార్చే పనిలో సుప్రీంకోర్టు ఉందని దోసల చంద్రం ఆరోపించారు



# ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు హక్కు,దిక్కులేని ప్రజలేనా...

**-జనాభా లెక్కకే పనికొస్తారా**
**-బొమ్మెర శ్రీనివాస్.**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని. సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో, ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు హక్కు దిక్కులేని ప్రజలేనానని, ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు,తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీ కులాలపైప్రభుత్వాలు సవితి తల్లిప్రేమకనబరుస్తున్నాయన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో, ఆదివారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతంలో కొరత హేలుగా నివసిస్తున్న ఎస్సీ కులాలను ప్రభుత్వాలు జనాభా లెక్కకు మాత్రమే ఉపయోగ పడతాయా అన్నారు..అభివృద్ధికి నోచుకోని ఎస్సి కులాలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు సగం భూభాగం వెనకబడ్డ ఏజెన్సీ జిల్లాలు ఖమ్మం,వరంగల్, అదిలాబాద్,మహబూబ్నగర్ ఉమ్మడి నాలుగు జిల్లాలు 75 మండలాలు సుమారు పది లక్షల జనాభా కలిగిన ఎస్సీ కులాల నిరుపేదలకు రాజ్యాంగపరమైన స్థానిక రిజర్వేషన్ విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ వరమైన అవకాశాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తీరని అన్యాయం జరిగిందని ఖండించారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు నిరక్షరాశులు,నిరుపేదల సమస్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నపాలు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపించారు.పాలన మారిన పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను నాన్ ట్రైబ్స్ గా అపనింద వేసి హక్కులకు దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలు హక్కు దిక్కులేని ప్రజలు కారని అంబేద్కర్ వారసులు భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బొమ్మెర శ్రీనివాస్ హెచ్చరించారు.




# మద్దికుంట మత్తడి దగ్గర కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో మత్తడి దుంకుతున్న చెరువు దగ్గర కేటీఆర్ సేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అపర భగీరథుడు తన ముందుచూపుతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రైతాంగం కొరకు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి ఎత్తిపోతల ద్వారా ఆ ప్రాజెక్టులను నింపి ఆ ప్రాజెక్టుల పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు కుంటలను నింపడానికి కాలువలను తవ్వించి తెలంగాణ రైతాంగానికి నీటికష్టం లేకుండా చేసినటువంటి దర్శనికుడు రైతు ప్రదాత కేసీఆర్ గారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, మద్దికుంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదిరె భూమయ్య, కదిరె తిరుపతి, కదిరె స్వామి గౌడ్, సూత్రం వేణు, దోనుకుల కరుణాకర్, సంఘం సునీల్, మండల దేవయ్య, గోక దేవరాజు, శాగల రాకేష్, కొర్రె సునీల్ కొల్లమద్ది నితిన్,ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, ఆంజనేయులు, నరేంద్ర చారి, పోతారం సతీష్, సంజీవ్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలుశుభకార్య కార్యక్రమాల్లో పాల్గొన్న రవీందర్

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్.**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక )ఉదయం మాల మహానాడు చంద్రుగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బడుగు.శంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూల.రవీందర్ మాట్లాడుతూ,2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తే ఏం పీక నీకి 2024 జనాభా లెక్కలు చేస్తున్నట్టు,తెలంగాణ అసెంబ్లీలో రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం మాలలకు జరిగిన అన్యాయంపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ న్యాయబద్ధంగా లేదు అని, షమీం అక్తర్ సేకరించిన షెడ్యూల్డ్ కులాల జనాభా ను ఎందుకు లిస్టు అవుట్ చేసి ఓపెన్ గా ఎందుకు చెప్పడం లేదని, బిజెపి, కాంగ్రెస్ రాజకీయ ఆధిపత్యాలలో కులాల మధ్య జగడం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో మాలలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు ఇంకా ఉధృతం చేస్తామని జాతీయ ఎస్సీ కమిషన్ను మరియు కోర్టులను ఆశ్రయిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అశ్వరావుపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు దాసరి. రామారావు, మండల నాయకులు బేతి. నాగబాబు, అల్లి. నరేష్ బేతి. వంశీకృష్ణ, ఎలమందల. శేఖర్, బడుగు. కిషోర్, కొండా. వంశీ, బడుగు. ప్రదీప్, నందు నూరి. వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి చేయూత

**- ఎస్.ఎమ్.హెచ్ పూర్వ విద్యార్థుల ఆపన్న హస్తం.**
**- దాతలు ముందుకు వచ్చి మంచి మనసుతో ఆ కుటుంబానికి సహాయం అందించాలి.**

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి16(తెలంగాణ పత్రిక):వారు రక్త సంబంధికులు కారు, ఒక్క ఊరు వారు కాదు, బంధువులు అంతకన్నా కాదు, కానీ తమతో కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని తలకొంత పోగేసుకొని ఆ కుటుంబానికి మేమున్నామని చాటి చెప్పారు.గుండెపోటుతో అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి మిత్రులు అండగా నిలిచి, ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. స్నేహితులంతా కలిసి రూపాయలు 30000/- వేల ఆర్థిక సాయం చేశారు.మృతుని పిల్లల పై చదువులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ సిద్దిపేటలోని స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ లో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించాడు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందడంతో అతనితో కలిసి చదువుకున్న మిత్రులు, అతని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు.ఎస్ హెచ్ ఎమ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందుకోని ఆదివారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మంచి మనసుతో ఇంకా ఎవరైనా ఆ కుటుంబానికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్. ఎమ్ పూర్వ విద్యార్థులు సదానందం, బాబు, రమేష్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ వ్యాపారవేత్త పసుమర్తి రాము అన్న తనయుడు వివాహ మహోత్సవానికి హాజరైన

**-బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు. వనమా రాఘవేంద్రరావు.**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేంద్రంలోని, నవభారత్ లో గల శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో వనమా రాఘవేంద్ర రావు ముఖ్య అనుచరులతో మరియు స్నేహితులతో హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి. శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## శ్రీ దేవి భాగవత పురాణం ప్రవచనంలో

# ఖమ్మంపల్లి సమాజం సభ్యులు

(తెలంగాణపత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 16): శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం,శ్రీగురు గంగాధర మహా స్వామి ఆశ్రమం లో 29వ వార్షికోత్సవ మహోత్సవాల్లో భాగంగా ఉదయం చండీ హవనము అదేవిధంగా సాయంకాలము శ్రీ దేవి భాగవత పురాణ ప్రవచనం డాక్టర్‌మహంతయ్య స్వామి వారిచే నిర్వహించబడుతున్నట్లు ఆశ్రమ పీఠాధితులుషటస్థల బ్రహ్మ108 శివయోగి శివాచార్య మహాస్వామి అన్నారు. ఏడు రోజులపాటు నిర్వహించబడుతున్నటువంటి చండీ హవనము మరియు శ్రీదేవిభాగవత పురాణ ప్రవచన కార్యక్రమంలో ఖమ్మం పల్లి వీరశైవ సమాజం సభ్యులు పాల్గొని దీపారాధన కార్యక్రమం తో ప్రవచనామృతాన్నిప్రారంభించినారు. ఈకార్యక్రమంలో వీరశైవ సమాజం ఖమ్మం పల్లి గౌరవ అధ్యక్షులు సంగమేశ్వర్,అధ్యక్షులు నాయి కోటి జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి కోట సురేష్, కోశాధికారి గాండ్ల నరేష్, కృష్ణమూర్తి, అడివయ్య స్వామి, బసవరాజ్ స్వామి మరియు మహిళ



భక్తులు పాల్గొని ప్రవచనామృతాన్ని శ్రవణం చేసి తంగడపల్లి ఆశ్రమంలో ప్రవచన కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూజ గురువర్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలయ స్వామి, విజయ స్వామి బన్నయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సివిల్ సప్లై హమాలి మృతి

## -చితికి నిప్పు పెట్టి కొడుకులు లేని లోటును తీర్చిన చిన్న కుమార్తె

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి,6(తెలంగాణ పత్రిక):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య (60) సివిల్ సప్లై గోదాంలో గత 30 సంవత్సరాలుగా హమాలి కార్మికుడిగా పని చేస్తూనే అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆరేపల్లి ఎల్లయ్య వృత్తిరీత్యా సివిల్ సప్లై గోదాంలో పనిచేస్తూ..కుటుంబ జీవనాన్నిగడిపేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఆయన అనారోగ్యంతో మృతి చెందాడు. మృతినికి భార్య,ముగ్గురు ఆడపిల్లలు కాగా, ఇద్దరికీ పెళ్ళిళ్లయినాయి. భార్య సివిల్ సప్లై గోదాంలో స్వీపర్ గా పని చేస్తుంది. కడు పేదరికంలో హమాలి కార్మికుడిగా కుటుంబ జీవనాన్ని వెళ్లదీసే ఎల్లయ్య మృతితో ఆ కుటుంబం వీధిపాలనట్లయింది.

ఈక్రమంలో తండ్రి చితికి నిప్పు పెట్టి కొడుకులు లేని లోటును చిన్న కుమార్తె తీర్చింది. ఆరెపల్లి ఎల్లయ్య ఏఐటీసీ సంస్థలో పనిచేస్తూ కార్మికుల హక్కులకై అనేక పోరాటాలు చేసేవాడని తోటి కార్మికులు ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కంటనీరు పెట్టారు.

ఆయన మన మరణ వార్త తెలియగానే సివిల్ సప్లై గోదాం ఇన్చార్జి



గంగాధరి రాజు ఆయన అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఏఐటిసి అనుబంధ సంస్థల ద్వారా పరిష్కారం చేస్తామని, వారి కుటుంబానికి అండగా ఉంటామని సంబంధిత నాయకులు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సరిగోమ్ముల సురేష్, ముత్యాల మధు, ఆరెపల్లి సమ్మయ్య, కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు తదితరులున్నారు.

# వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు కల్పన ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సి, బిసి, మైనారిటీ, కెజిబివి, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులుకల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి



భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను

# ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి,ఫిబ్రవరి16 (తెలంగాణ,పత్రిక) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికిచెందిన కదుర్ల సునీత ఏకైక కుమారుడు మనోజ్-గీతల వివాహ వేడుకలు ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని వారి నివాస గృహంలో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మొగుళ్ళపల్లి వైస్ చైర్మన్ కోమురోజు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి శ్రీధర్ గౌడ్, కత్తుల నాగరాజు, కూస సుమన్, దొడ్ల సురేష్ తదితరులున్నారు.

# చికెన్..కర్రీ.. వర్రీ..

చికెన్ కర్రీస్ కాదు.. చికెన్ వర్రీసే ఇప్పుడు ట్రెండీ టాపిక్. చికెన్ తింటే అంతేనా..! గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే భయాలే ఎటుచూసినా.. కోళ్లే కదా అని తేలిగ్గా తీసుకుంటే మన కిందకీ నీళ్లొచ్చేస్తాయి. ప్రజారోగ్యాలకు ప్రమాదాలు పొంచి ఉంటాయ్. బర్డ్ ఫ్లూ ఎంత లోతుల్లోకెళ్లి కెలికేస్తుందంటే.. లక్షలాది కోళ్లు మృత్యువాత పడి పౌల్ట్రీ రంగం కుదేలైపొయ్యి.. బ్రాండెడ్ చికెన్ కంపెనీల్లోనే వందలాది ఔట్‌లెట్లు మూసుకుపోయేంతలా.. అంత పెద్ద కేఎఫ్‌సీ వాళ్లే చికెన్ రేట్‌కార్డుల్ని మార్చుకునేంతలా.. చివరికి.. పెళ్లిళ్ల డిన్నర్ మెనూల్లో సడన్‌గా కనిపించకుండా పోయేంతలా.. తెలుగురాష్ట్రాల బార్డర్‌లో టెన్షన్లు పుట్టించేంతలా.. అమెరికా హెల్త్ ఎమర్జెన్సీ విధించేంతలా.. వరల్డ్ హెల్త్ ఆర్గనేజేషనే చేతులెత్తేసేంత సీరియస్‌గా మారబోతోంది సిట్యువేషన్..ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా.. కోళ్లకు, వాటి ద్వారా మనుషులకు వ్యాపించే ప్రాణాంతకమైన బర్డ్‌ఫ్లూ వైరస్.. తొలిసారిగా ఇండియాలో 2006లో మహారాష్ట్రలోని నవాపూర్ అనే గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫామ్‌లో బైటపడింది. అప్పటినుంచి ఏటా మన దేశంలో బర్డ్‌ఫ్లూ అలారమ్ మోగుతూనే ఉంది. మహారాష్ట్ర, కేరళ, బెంగాల్, ఒడిషా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 25 సీజన్లలో విరుచుకుపడింది ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా. ఇంతవరకూ బర్డ్‌ఫ్లూ ఫియర్‌తో 90 లక్షల కోళ్లు వధకు గురయ్యాయి. వాటితో పాటు పౌల్ట్రీ రంగానికి వేల కోట్లలో నష్టాలు కూడా. లేటెస్ట్‌గా మళ్లీ దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో మోత మోగిస్తోంది బర్డ్‌ఫ్లూ మహమ్మారి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్నికుదిపేస్తోంది బర్డ్ ఫ్లూ వైరస్..పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, భీమడోలు, కొల్లేరు సమీప ప్రాంతాల్లోని కోళ్లఫారాల్లో మరణ మృదంగం.. చూస్తుండగానే లక్షలాది కోళ్లు కుప్పకూలిపోతున్నాయి. కానూరు, వేల్పూరులో ఏకంగా ఐదు లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. 15 రోజులుగా వణికిస్తున్న అంతుబట్టని వైరస్‌పై కొంత క్లారిటీ ఐతే ఉంది. ఐనా.. కోళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్‌కు పంపితే? ఇది మరేదో కాదని.. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా-ఊ5ఔ1 అని తేల్చేశారు. ల్యాబ్ రిపోర్ట్ రాగానే రాజమండ్రిలో అత్యవసర సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి.పౌల్ట్రీ ఫామ్ చుట్టుపక్కన కిలోమీటరు దూరం వరకు రెడ్‌జోన్‌గా.. పది కిలోమీటర్లు సర్వైలెన్స్ జోన్‌గా ప్రకటించారు. మనుషుల సంచారాన్ని కూడా నియంత్రించారు. బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని తేలిన కోళ్లను బతికుండగానే పూడ్చిపెట్టాలని, కోడిగుడ్లనూ నిర్మూలించాలని ఆదేశాలొచ్చేశాయ్. పూడ్చిపెట్టే ఒక్కో కోడికి 90 రూపాయల చొప్పున పరిహారం కూడా అందిస్తోంది ప్రభుత్వం. లక్షలు పెట్టి దాణా వేసి, పెంచుకున్న కోళ్లు కళ్లముందే నిమిషాల్లో చచ్చిపోతుంటే లబోదిబోమంటున్నారు పౌల్ట్రీ యజమానులు..కొల్లేరు సరస్సుకు వలస పక్షులు ఎక్కువగా రావడం వల్ల వాటి ద్వారా కోళ్లకు వైరస్ వ్యాపించి ఉంటుందా? చనిపోయిన కోళ్లను శాస్త్రీయంగా ఖననం చేయని పౌల్ట్రీ యజమానుల అలసత్వమే



కారణమా..? అని ఆరా తీస్తున్నారు. కానీ.. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటేనే బర్డ్‌ఫ్లూ వైరస్ బతికుంటుంది. ప్రస్తుతం సగటున 34 డిగ్రీల పైనే టెంపరేచర్ నమోదౌతోంది కనుక.. బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నియంత్రణలో ఉంటుంది అనేది ఒక భరోసా. కానీ.. ఉమ్మడి గోదావరి జిల్లాలనుంచి పక్కనే ఉన్న ఎన్టీఆర్‌జిల్లాకూ పాకింది బర్డ్ ఫ్లూ. చనిపోయిన కోళ్లను గొయ్యి తవ్వి ఎక్కడికక్కడే పాతిపెట్టేస్తున్న దృశ్యాలైతే హృదయ విదారకం.కొన్నేళ్ల కిందట ఒకసారి బర్డ్‌ఫ్లూ వైరస్ కనిపించింది. కానీ అలా వచ్చి ఇలా వెళ్లిపోయింది. ఈసారి మాత్రం పౌల్ట్రీ పరిశ్రమను నాశనం చేసేదాకా వదిలేలా లేదు.చనిపోయిన కోళ్లను భూమిలో పూడ్చిపెట్టాలి.. లేదా జనావాసాలకు దూరంగా డిస్పోజ్ చేయాలన్నది అధికారుల ఆదేశం. కానీ.. పంటకాలవల్లో పడేస్తూ జనారోగ్యంతో చెలగాటమాడితే..!పశు సంవర్థక శాఖ ఎంత అప్రమత్తమైనా.. ఎన్ని చర్యలు తీసుకున్నా అధికారుల కళ్లు గప్పి కోళ్లను మాయం చేస్తున్నారు పౌల్ట్రీ ఓనర్లు. పశ్చిమగోదావరి జిల్లాలో కొన్నిచోట్ల బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించిన పౌల్ట్రీల్లోంచి గుట్టుచప్పుడు కాకుండా కోళ్లను తరలిస్తున్నారు. కనిపిస్తే కోళ్లను చంపేస్తారనే భయంతో రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు సర్దేస్తున్నారు. దీంతో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి సులభంగానే జరిగిపోతోంది. అటు.. ముందే మేలుకున్న పొరుగురాష్ట్రం తెలంగాణ సరిహద్దుల్లో 24 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఎపీ నుంచి రవాణా ఔతున్న కోళ్లను తిప్పి పంపుతున్నారు తెలంగాణ రవాణా శాఖ అధికారులు.చెక్ పోస్టుల్లో మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ పూర్తి నిఘా పెట్టారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా కంట్రోల్లోకి వచ్చేవరకు ఇలా నిషేధాజ్ఞలు కొనసాగుతాయ్. సో.. కోళ్ల వ్యాన్లకు తెలంగాణలో నో ఎంట్రీ అన్నమాట. ఆ రేంజ్‌లో ఉంది తెలుగురాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ టెర్రర్.గత ఏప్రిల్‌లో అమెరికానూ వణికించింది బర్డ్‌ఫ్లూ. కోళ్ల నుంచి 70 మంది మనుషులకు సోకింది. కానీ.. మనిషి నుంచి మనిషికి బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తుందా.. ప్రజారోగ్యం నిజంగానే ప్రమాదంలో పడుతుందా అనే స్పష్టతైతే లేదు.. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. ఐనా.. బర్డ్‌ఫ్లూ అనగానే ఎందుకంత టెర్రర్.. పౌల్ట్రీ ప్రాడక్ట్స్ తింటే మనకూ బర్డ్‌ఫ్లూ సోకుతుందా.. ?కోళ్ల ఫారమ్‌లో పనిచేసేవాళ్లకు, కోళ్లకు దగ్గరగా మెలిగేవాళ్లకు మాత్రమే బర్డ్‌ఫ్లూ సులభంగా సోకే అవకాశముంది.

# ఇక డ్యాన్స్ వార్..!

హృతిక్‌రోషన్,ఎన్టీఆర్ ఇద్దరూ మంచి డ్యాన్సర్లు.. వీళ్లు కాలు కదిపితే చాలు థియేటర్లో విజిల్స్ పడాల్సిందే. అలాంటిది ఏకంగా వీరిద్దరూ కలిసి నువ్వానేనా అనే రేంజ్‌లో డ్యాన్స్‌లో పోటీపడితే ఇక ఆ పోరు ఆద్యంతం రక్తికట్టాల్సిందే. అందుకు 'వార్-2' సినిమా వేదిక కాబోతున్నది. హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న పాన్ ఇండియాచిత్రం 'వార్-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్నియష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. హై ఇంటెన్సిటీ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో పాటను తెరకెక్కించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేసున్నది. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేస్తారట. ఇద్దరు బెస్ట్ డ్యాన్సర్ల మధ్య పోటీ ఎలా ఉంటుందో ఈపాటను చూస్తే అర్థమవుతుందని బాలీవుడ్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.ఈ నెలలోనే ఈ పాటను తెరకెక్కించబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో 'వార్-2' ప్రేక్షకుల ముందుకురానుంది.



## రష్మికను ట్రోల్ చేస్తున్న

# కన్నడ ప్రజలు..

నేషనల్ క్రష్ రష్మిక మందాన్న ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే పుష్ప 2 ది రూల్, యానిమల్ చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న ఈ భామ ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ కొట్టడానికి సిద్ధమవుతుంది. రష్మిక తాజాగా నటించిన చిత్రం ఛావా. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. వాలంటైన్స్ డే కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ వేడుకలో రష్మిక చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కన్నడ ప్రజలకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. రష్మిక మాట్లాడుతూ.. నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. అయిన కూడా ముంబై ప్రేక్షకులు నామీదా చూపిస్తున్న ప్రేమాభిమానాలు చూస్తుంటే సంతోషంగా ఉంది అంటూ చెప్పుకోచ్చింది. దీంతో ఈవ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పాటుఈ వ్యాఖ్యలను కన్నడప్రజలు తప్పు పడుతున్నారు. రష్మిక ఏ ఇండస్ట్రీ నుంచి వచ్చిందో అప్పుడే మర్చిపోయిందా.. విరాజ్‌పేట్ అనే గ్రామం (రష్మిక సొంతూరు) హైదరాబాద్‌కు ఎప్పుడు షిఫ్ట్ అయ్యింది. సొంత ఊరు గురించి చెప్పడానికి సమస్య ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రష్మిక కెరీర్ విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి నటించిన కిరిక్ పార్టీ అనే సినిమాతో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ



సినిమా సమయంలోనే రక్షిత్ శెట్టి, రష్మిక ప్రేమలో పడి ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. అయితే అనుకోని కారణాల వలన ఈ జంట విడిపోయింది.ఆ తర్వాత టాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన రష్మిక ఛలో, గీతా గోవిందం,డియర్ కామ్రేడ్, సరిలేరు నీకేవ్వరు, భీష్మా, పుష్ప 1.2 చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ముస్తాబాద్ నుండి దుబ్బాక వెళ్ళే డబుల్ రోడ్డు కొరకు చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్న నిరసన.

### -బీఆర్ఎస్ పోరాటంతో డబుల్ రోడ్డును సాధించుకుంటాం.

ముస్తాబాద్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)ఆదివారం రోజున ముస్తాబాద్ నుండి మోహినికుంట వరకు దుబ్బాక వెళ్లే రోడ్డు కొరకు కేటీఆర్ సేన ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్న నిరసన తెలియజేయడం జరిగింది. గతంలో ఈ రోడ్డు కొరకు కేటీఆర్ గతంలో 14 కోట్లు సాంక్షన్ చేయించారు. ఆ పనుల కొరకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ అయిన రోడ్లును కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో ఇచ్చి మరి రోడ్డును రద్దు చేసి, ఆ రోడ్డును రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నల్గొండ జిల్లాకు తరలించకపోతే సోయిలేని జిల్లా కాంగ్రెస్ నాయకత్వం నిజకవర్గానికి 10 పైసలు తెచ్చింది లేదు కానీ వచ్చిన రోడ్లు కూడా కాపాడుకోలేక పోయారు. వారికి 13 నెలల సమయం ఇచ్చిన వారికి పనిచేసే సత్తా లేదని అందరికీ అర్థమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం ముస్తాబాద్, మద్దికుంట మోహినికుంట గ్రామాల ప్రజలందరిని కలుపుకొని డబుల్ రోడ్డు కొరకు ఉద్యమించి కాంగ్రెస్



ప్రభుత్వం మెడలు వంచైనా రోడ్డును సాధించుకుంటాము. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, నరేంద్ర చారి, పోతారం సతీష్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు మండల కమిటీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు వల్లాల ప్రసాద్, బాపట్ల మురళి, జిల్లా బాధ్యులు ఆది కోటేశ్వరరావు, లంక నరసింహారావు, అశ్వరావుపేట నియోజకవర్గం బాధ్యులు యూఎస్ ప్రకాష్ రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కులగనన సర్వే మళ్లీ చేపట్టాలని, సర్వేలో మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయవద్దని, మున్నూరు కార్పొరేషన్ కు దిశా నిర్దేశం ఇస్తూ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపులకు సముచిక స్థానం కల్పించాలన్నారు. రాజకీయ పార్టీలు సైతం మున్నూరు కాపులకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన



కార్యదర్శి వెలగల మధు, జిల్లా అడః కమిటీ కో కన్వీనర్ లంక నరసింహారావు, మండల సహాయ కార్యదర్శి పూసల లక్ష్మీపతి, మున్నూరు కాపు సంఘం నాయకులు యాసం కాశీ విశ్వనాధ్, పాలవు వెంకటేశ్వర్లు, గాజుల ప్రసాదు, భోగి కృష్ణ, పసుపులేటి రాధాకృష్ణ, సుంకర రామారావు, అంచ యకయ్య, జ్యోతి దరగయ్య, అంచ సత్యనారాయణ, చిట్టంశెట్టి శ్రీను, రామ్ శెట్టి శ్రీనివాసరావు, చిట్టం శెట్టి లక్ష్మయ్య, గాజుల లక్ష్మణరావు, నాగయ్య, రంగశెట్టి నరేష్, ఆదిమల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముగురమ్మల"ముత్యాలమ్మ"ఆలయం...





### -మహాశివరాత్రికి చిన్ననాగారంలో బోనాలు..

23న,జాతరకు ఏర్పాట్లు చేస్తున్న దేవస్థానం.(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు, ఫిబ్రవరి 16 జగజ్జననిలైన ముగ్గురమ్మలు ముత్యాలమ్మ, మారమ్మ,పెద్దమ్మ లు కొలువుదీరిన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న నాగారం శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం కోరిన మొక్కులు తీర్చే భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచింది.ముగ్గురు దేవతా మూర్తులు ఒకే ఆలయంలో నెలవై ఉండడం తో ఈ దేవస్థానానికి ఎంతో ప్రాశస్త్యం చేకూరింది.ఈనెల 23న జరగనున్న బోనాల జాతరకు దేవస్థానం సమాయత్తమ వుతోంది.మహాశివరాత్రి ముందు ఎక్కడలేని విధంగా చారిత్రక లోక పావని లైన ముత్యాలమ్మ,మారమ్మ, పెద్దమ్మ లు కొలువై ఉన్న కోవెలకు అత్యంత భక్తి శ్రద్ధలతో నేత్రపర్వంగా బోనాల జాతర నిర్వహిస్తారు. దేవస్థానంలో మరో ఉపాలయంలో లోతు గుంట మైసమ్మ నెలవై ఉంది. గ్రామస్తులు మహాశివరాత్రి ముందు బోనాలు చేసిన అనంతరం పరిసర గ్రామాలతో పాటు,ఇతర జిల్లాలు,మండలాల నుంచి బోనాలు చేయడానికి తరలివచ్చే ఆచారం అనాదిగా ఉంది. ఆలయంలో లక్ష్మీ, శ్రీ మహావిష్ణువులుగా భావించే రావి,వేప వృక్షాలున్నాయి.వీటి చుట్టూ నిత్యం భక్తులుప్రదక్షిణలు చేస్తారు.ఇతర మతస్తులైన క్రిస్టియన్, ముస్లింలు సైతం ప్రదక్షిణలు చేసి అమ్మవార్లను దర్శించుకుని కోరికలు పొంది మొక్కులు తీర్చుకుంటారు.బోనాల జాతర పురస్కరించుకొని ఎడ్ల బండ్లు,ద్విచక్ర,త్రిచక్ర వాహనాలతో పాటు కార్లు,ట్రాక్టర్లు ప్రత్యేకంగా అలంకరించుకొని కుటుంబ సమేతంగా వాటిలో కూర్చొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.అనంతరం కొత్త కుండలలో వండిన బోనంను మహిళలు ఎత్తుకొని సామూహికంగా డప్పు చప్పుళ్ళ,శివసత్తులపూనకాల మధ్య దేవస్థానం వద్దకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తల్లులకు బోనం సమర్పించుకుంటారు.గౌడ కులస్తులు తమ బోనాలను ఆలయం లోనే ఉంచి మరుసటి రోజు తీసుకువెళ్లే ప్రత్యేక ఆచారం పూర్వం నుంచే ఉంది. జాతరకు ఆయా గ్రామాలు,నగరాల నుంచి వచ్చే ఆడబిడ్డలు,బంధువులు,భక్త జనసందోహంతో కళకళలాడనుంది.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న వారినే ఎమ్మెల్సీగా గెలిపించండి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లాప్రతినిధి ఫిబ్రవరి:-16 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కలలతో ఉద్యోగ ఉపాధ్యాయులుగా భవితను ప్రారంభించిన ఉపాధ్యాయులకు పిఎఫ్ ఆర్ డి ఏ అనే నూతన చట్టం ద్వారా పెన్షన్ విధానం అంధకారమయం చేసి ఆశలను ఆవిరి చేసిందని, ఇందుకోసం ఒక్కరైతే ఒంటరే...ఒక్కటైతే ఉప్పెనే అనే నినాదంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత భరోసాని తన బాధ్యతగా మొదలెట్టిన ఈ సిపిఎస్ వ్యతిరేక మహోద్యమ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగి ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణకు నాంది పలికిందని, అదేవిధంగా తెలంగాణలో కూడా తాను ఎమ్మెల్సీగా భరిలో ఉన్నానని, తనను గెలిపిస్తే తప్పకుండా సిపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు పాటుపడతానని, ఉపాధ్యాయ, ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ




లలో తనను ఓటు ద్వారా గెలిపించుకుని సిపిఎస్ మహమ్మారిని అంతం చేసే మరో అడుగు దూరంలో ఉన్నామని ప్రతి ఒక్కరూ నూటను తమ బాధ్యతగా భావించి తనను గెలిపించాలని తప్పకుండా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతికి తరలి రండి

### ,బంజారాల ఐక్యతను సహకరించగలరు. లంబాడ సంఘాల ఐక్యవేదిక నాయకులు దేవీలాల్ నాయక్.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. ఎదురుగడ్డ గ్రామపంచాయతీ నందు.బంజారా జాతి సోదరా సోదరిమణులకు ఈనెల 17 తారీఖున ఉదయం 9గంటలకు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతిని లక్ష్మిదేవి పల్లి మండలం, ఎదురుగడ్డ గ్రామపంచాయతీ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల అన్ని లంబాడా సంఘాలు ఐక్యంగా, నిర్వహిస్తున్నాయి,కావునా ప్రతి బంజారా బిడ్డ ఈయొక్క కార్యక్రమానికి హాజరయ్యి బంజారాల ఐక్యతకు సహకరించగలరు. ఈయొక్క కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



సాంబశివరావు , వైరా శాసనసభ్యులు బంజారా ముద్దుబిడ్డ మాలోత్రాందాస్నాయక్ముఖ్యఅతిధులుగాహాజరువుతున్నారు.లంబాడా సంఘాల ఐక్యవేదిక

# నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని అధికారులు...

### - మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు..!
### - లీకేజీలతో నీటి సరఫరాలో అంతరాయం
### - 15 రోజులకు ఒక్కసారి కూడా రాని నీరు

ముస్తాబాద్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలోని చీకోడ్ గ్రామపంచాయతీ పరిధిలో ఒడ్డెర కాలనీలో 40 ఒడ్డెర కుటుంబాలు నివసిస్తున్నారు.ఒడ్డెర కాలనీలో నీళ్లు సరిగ్గా రావడంలేదని,15 రోజులకు ఒక్కసారి కూడా నీళ్లు రాక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ఈ సమస్యను సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవింపగా వారు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరాపర చేయగా అవి పాడిపడ్డ బావిలోని నీళ్లు అని అవి చెత్త చెదారం,నాచుతో కూడి ఉన్నవని అవి త్రాగడానికి పనికిరాని కాళ్లు చేతులు కడుక్కోవడానికి పనికొస్తాయని వాపోతున్నారు.అలాగే కాలనిలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో నీరు వృథా అవుతున్న సంబంధిత అధికారులకు,స్థానిక పాలకులకు పట్టింపు లేదని కాలని ప్రజలు ఆరోపించారు.మిషన్



భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో రోడ్డుపై తాగునీరు వృథా అవుతుందని వెల్లడించారు.వేసవి కాలం సమీపిస్తున్నందున భగీరథ నీరు రాకపోతే కష్టాలు తప్పవని వాపోతున్నారు.భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే లీకేజీ ఆరికట్టి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు చేపట్టేలా స్థానిక పాలకులు దృష్టి సారించాలని కాలనివాసులు కోరుకుంటున్నారు.

# నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ ప్రచారం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 16.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, దూస కైలాసపతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎండీ రజాక్, కొట్టె చందు, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగరాజు, కళ్యాణపు శ్రీనివాస్, గుండేటి విజయ్,



రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుడైన సి ఆర్ పి ఎఫ్. జవాన్ కు ఘన నివాళులు

### -ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 16.(తెలంగాణ పత్రిక ప్రతినిధి:- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, ఊట్ల గ్రామానికి చెందిన లింగాల వెంకటేశ్వర్లు, విధుల్లో ఉండి భవనం పై నుండి పడి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మృతి చెందాడు. కీఎఎశేఎఎ లింగాల వెంకటేశ్వర్లు (సీఆర్పీఎఫ్) జవాను వర్ధంతి సందర్భంగా, ఎమ్మెల్యే వారి ఇంటికి చేరుకొని, వారి యొక్క విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశం కోసం తన ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి విధులు నిర్వహించి, విధుల్లో అనుకోకుండా జరిగిన సంఘటనకు చింతిస్తున్నాము. వారికి మేము అన్ని విధాలు అండగా



ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.

# మృతి చెందిన గీత కార్మికుని కుటుంబానికి కల్లూరి సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16 రాజపేట మండలం నెమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాల సిద్ధులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి కిందపడి మరణించగా,విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి ఆదివారం మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం,నమిల గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.



# దుగినేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం...

### -ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

పినపాక, పిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక )పినపాక మండలం దుగినేపల్లి ప్రధాన రహదారిపై లారీ బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇద్దరు యువకులు మల్లూరు నుండి మణుగూరు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లుగా సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగపేట మండలం మల్లూరు గ్రామంకు చెందిన వారిగా గుర్తించారు. మృతుడు మాటూరి హనుమంతరావు కొత్త మల్లూరు గ్రామం కు చెందినవాడిగా గుర్తించారు., గాయపడిన వ్యక్తి చర్ల మండలం గీసరెల్లి గ్రామానికి చెందిన మునిగేలా నాగేశ్వరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు

# నేడు డయల్ యువర్ సైబర్ నేస్తం

### -ప్రజా సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ డేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 16:ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ఈ యొక్క అవకాశాన్ని సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళు చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుటకు ఫోన్ నంబర్ 8712658079 కి చేయగలరని ఈ




సందర్భంగా తెలిపారు.

# నేడు ప్రజావాణిలో దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా అందజేయాలి...

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక): సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున, అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రజలందరూ ఫిబ్రవరి 17 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్కో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ



# టిఎంజిఇఏ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రసాద్ ముదిరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(టిఎంజిఇఏ)2025 వ సంవత్సరం క్యాలెండరు తన నివాసంలో ఆదివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ముదిరాజ్ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులుగా వున్న ఏకైక జాతి అని ఇందుకోసం యువతకు స్కిల్స్,డెవలప్మెంట్ కోసం స్కిల్క్ యూనివర్శిటీ నీ ఏర్పాటుచేశామన్నారు. అత్యధికంగాచేరిలబ్ధిపొందాలన్నారు. ముదిరాజులకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్,దన్ రాజ్



ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జంగయ్య ముదిరాజ్,సి ఐ లు నర్సింగ్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,ఎస్ ఐ కృష్ణమూర్తి ముదిరాజ్,కోశాధికారి మహేష్ ముదిరాజ్,కార్యవర్గ సభ్యులు ప్రసాద్ ముదిరాజ్,జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు

# శుభకార్యాలకు హాజరైన మాజి ఎమ్మెల్యే రేగా కాంతారావు..

పినపాక, పిబ్రవరి 16(తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడం జిల్లా అశ్వాపురం మండలం .చింతిరాల కాలనీ దేగల వెంకటేశ్వర్లు కూతురు కరుణ ప్రతానం వేడుక మొండికుంట కెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు సంగు శంకరయ్య కుమారుడు సంగు సాయిబిసోనిప్రియ వివాహ వేడుక. భద్రాచలం అక్షర ఫంక్షన్ హాల్ నందు శివరకు రవీంద్ర చారిబివిజయలక్ష్మి దంపతుల కుమార్తె సుస్మితబిశరత్ చంద్ర వివాహ వేడుకకు హాజరై కళ్యాణపురం గ్రామంలో ముడు లక్ష్మీ దశదినకర్మకు హాజరై అనంతరం చింతిరాల గూడెం గ్రామానికి చెందిన సవలం హర్షవర్ధన్ (16 సం") యాక్సిడెంట్లో మరణించారని విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లరెడ్డి,మాజి ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం



ఎస్ సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,సూదిరెడ్డి గోపిరెడ్డి,మేడవరపు సుదీర్,కమాటం ఎల్లయ్య,చావా రాఘవులు,పాయం భద్రయ్య,మామిళ్ల రాము,మిట్ట కంటి సురేందర్ రెడ్డి,ఈసంపల్లి పున్నారావు,మామిడి శ్రీను,చల్ల రాజు,బానోత్ నగేష్,వాల్ళేపోగు రాము,మచ్చా పృద్వీ,తదితర యువజన,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయండి

### -ఆర్ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 16 హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ పోస్టర్లను ఆర్ఎంపిల సంఘ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘ ముఖ్యుల సమావేశంలో షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ తేదీ 18-02-2025 మంగళవారం నాడు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్నగర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభ వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వపరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో



విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను పాంప్లెట్లను విడుదల చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిఖార్సైన పట్టభద్రున్ని ఎన్నుకుండి.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-16 గ్రాడ్యుయేట్ అంటే అర్థం తెలియని అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు డబ్బుల సంచులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారు. నిరుద్యోగుల హక్కుల వేదిక చైర్మన్ అశోక్ కుమార్. పట్టభద్రులు , నిరుద్యోగులు నిఖార్సైన పట్ట భద్రున్ని ఎన్నుకోవాలని నిరుద్యోగ హక్కుల వేదిక చైర్మన్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన నిజమైన పట్టభద్రులు ప్రసన్న హరికృష్ణ అని నిరుద్యోగుల హక్కుల వేదిక చైర్మన్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో నిరుద్యోగుల హక్కుల వేదిక,ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి కి చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరు కూడా డబ్బుల సంచులు కుమ్మరించి సీట్లు కొనుక్కున్నారని, వీరిద్దరికీ పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యలు పూర్తిగా తెలియదన్నారు. గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు అంటూ నిరుద్యోగులను ఆగమాగం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తరువాత 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మభ్యపెట్టి12 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. 119 నియోజకవర్గాలలో ఎన్నికైన ఏ ఒక్కరు ఎమ్మెల్యేలు నిరుద్యోగులు పక్షాన మాట్లాడలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం పాఠశాలలు మూత పడుతున్నాయని, డీఎస్సీ వేస్తే ఐదు, ఆరు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఏళ్లు




గడిచిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. డబ్బులు ఉన్న వాళ్ళను గెలిపిస్తే డబ్బులు సంపాదిస్తారు తప్ప, సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించే పరిస్థితి ఉండదని ఆరోపించారు.. విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలు తెలిసిన నాయకుడు20 ఏళ్లుగా జూనియర్ లెక్చరర్ గా పని చేసి ఉద్యోగాన్ని వదిలేసి, ఎందరో నిరుద్యోగులకు మార్గ నిర్దేశం చేస్తూ ఉద్యోగాలు సాధించేలా చేసిన ప్రసన్న హరికృష్ణ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, విద్యా విభాగంలో ఎంతో అనుభవం కలిగి, నాలుగు ఐదు సబ్జెక్టు లను బోదించి, ఎందరో కానిస్టేబుల్, గ్రూప్ 2 అధికారులను తయరు చేసిన హరికృష్ణ ను గెలిపిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రసన్న హరికృష్ణ తో డిబెట్ పెడితే ఎవరికి ఎలాంటి అవగాహన ఉందో అర్థం అవుతుందన్నారు

# సామూహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న వోడితల ప్రణవ్

**- ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం.**
**- అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు.**
**- నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు సేవలు చేయడం గొప్ప విషయం.**

హుజురాబాద్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ వేడుకలు జరపడం మంచి కార్యక్రమమని,ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఇళ్ళందకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పదకొండు మంది జంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి-అనిత దంపతులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వోడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన



మీడియాతో మాట్లాడుతూ పత్తి కృష్ణా రెడ్డి నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబ సభ్యులకు వివాహ వేడుకలు జరిపించడం గొప్ప విషయమని,ఈ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని ట్రస్టు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణారెడ్డి దంపతులను ప్రణవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంటర్ లైటింగ్ మూన్నాళ్ళ ముచ్చటేనా...

### -మణుగూరు ప్రధాన రహదారిలో సెంటర్ లైటింగ్ ఏది..?
### -లక్షలు ఖర్చుపెట్టి ప్రజాధనం వృధాయేనా..?
### -ఇది కాంట్రాక్టర్ అలసత్వమా? లేక అధికారుల నిర్లక్ష్యమా? లేక పాలకుల ఉదాసీనతా..?

పినపాక, పిబ్రవరి 16(తెలంగాణ పత్రిక )భద్రాద్రి జిల్లా మణుగూరు మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ కొన్ని ప్రాంతాల్లో వెలగక ప్రజలు, ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మణుగూరు సెంటర్ లో లైటింగ్ సమస్య కొత్తది కాదు. గత కొంతకాలంగా రాత్రి సమయంలో రహదారులపై చీకటి చుట్టుముట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, చుట్టుపక్కల గ్రామాల నుంచి రాత్రివేళల్లో ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఉంది. ఇది కాంట్రాక్టర్ అలసత్వమా? లేక అధికారుల నిర్లక్ష్యమా? అనే ప్రశ్న స్థానిక ప్రజలలో ఉత్కంఠ రేపుతోంది. సెంటర్ లైటింగ్



పునరుద్ధరించక పోవడంతో రాత్రి పూట చీకటిలో ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సెంటర్ లో తక్షణమే లైటింగ్ ను పునరుద్ధరణ చేయాలి. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితిని సహించరాదు. ప్రజల భద్రత కోసం అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక) భూపాలపల్లి ప్రవహితునికిఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010-2011పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. కుటుంబ భాద్యతలను మోస్తూ ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయ్యంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను మెమోంటో శాలువాలతో ఘనంగా



సత్కరించారు. 14 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు

# మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 16 రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు,గీత కార్మికుడు పాల సిద్ధులు తాటిచెట్టు పై నుండి జారిపడి మృతి చెందగా ఆదివారం మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్,రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, నమిల ప్రజలు నాయకులు రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి 51వేలు అందజేసిన మిత్రబృందం



## -గతంలోని వైద్య ఖర్చులకోసం 50వేలు అందజేత..

చిగురుమామిడి,ఫిబ్రవరి16 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుడ్డెల శ్రీనివాస్ కుటుంబాన్నీ అతని మిత్రబృందం మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి,వారి అసోసియేషన్ తరపున 51వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.అంతకుముందు అతని వైద్యఖర్చుల నిమిత్తం 50వేలు అందజేసినట్లు పేర్కొన్నారు.స్నేహితుని కుటుంబానికి ఒక్క లక్ష ఒక్క వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మిలీనియం ప్రెసిడెంట్ తిప్పారపు సురేష్,జనరల్ సెక్రటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరుపాటి మహిపాల్ రెడ్డి,కోశాధికారి లంకసిరి శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ అప్పాల రమేష్ ఇంకా సభ్యులు పరకాల రమేష్, దుడ్డెల రాజు,కోరండ్ల సంపత్ రెడ్డి,బండారి రవికుమార్, కొత్తపల్లి సునీల్,నూకల వెంకన్న,బాషబత్తిని శ్రీనివాస్, కట్టుకోజ్వల ప్రశాంత్ చారీ, గోపగోని గంగాధర్ రజకసంఘం అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి గురి

**-ఇందుర్తి రెవెన్యూ గ్రామాలే టార్గెట్**
**- లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు**
**-సమస్యలపై ఎప్పటికప్పుడు తన కలం ద్వారా పరిష్కారానికి కృషి**
**- యువతను,గ్రామస్తులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు..**

చిగురుమామిడి,ఫిబ్రవరి16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధి పీఠంపై లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది.రఘునాథ్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యలో దూసుకెళ్తున్నారు.గత 20సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై,అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై తనదైన శైలిలో తన కలంతో రాస్తూ అధికారులను కదిలించే జర్నలిస్ట్ గా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంచి పేరును సంపాదించుకున్నారు.జర్నలిస్ట్ గా పనిచేస్తూన్న రఘునాథరెడ్డి ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇందుర్తి రెవిన్యూ గ్రామ పరిధిలో మీసేవ ను నిర్వహిస్తున్న రఘునాథ్ రెడ్డి ప్రజాసేవ చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు రఘునాథరెడ్డి సన్నిహితులు చెబుతున్నారు.అన్ని పార్టీల నాయకులతో సన్నిహితంగా ఉండే రఘునాథ్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ నుండైనా పోటీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థలఎన్నికల్లోసర్పంచ్నుండిఎంపీటీసీ,ఎంపీపీ,జడ్పిటిసితోపాటు ఇందుర్తిలో నూతనంగా ఏర్పాటు కాబోయే సింగిల్ విండో చైర్మన్ వరకు ఏ రిజర్వేషన్ అనుకూలంగా ఉంటే ఆ పదవి కోసం పోటీ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి తనదైన శైలిలో యువతను ఏకం చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత రఘునాథరెడ్డికిఉందంటున్నారు.ఇందుర్తి,ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లి,గునుకులపల్లి గ్రామాల ప్రజలకు రఘునాథ్ రెడ్డి అంటే తెలియని వారు ఉండరు. మీసేవ నిర్వహిస్తూ అటు జర్నలిస్టుగా,ఇటు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ అందరితో కలివిడిగా ఉంటారు.



రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రఘునాథ్ రెడ్డి తమకు అనుకూలంగా ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీ చేస్తామని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తుంది.ప్రజా ప్రతినిధిగా గ్రామాల అభివృద్ధితో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సేవ చేయాలనే మహోన్నత లక్ష్యంతోనే ప్రజాసేవలోకి రావాలని రఘునాథరెడ్డి యోచిస్తున్నట్లు తెలుస్తుంది.

# హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ పోస్టర్ల ను విడుదల చేసిన ఆర్ఎంపి సంఘ నాయకులు.

**-ఫిబ్రవరి 18 న హైదరాబాదులో జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయండి.**
**-హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి ల సమావేశం ఆదివారం టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘ ముఖ్యులతో నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవం గల వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వపరంగాగుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను పాంప్లెట్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల ఆర్ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు



సన్నిధి వెంకటేశ్వర్లు కే లింగయ్య కే జానయ్య బి రామారావు బ్రహ్మం షేక్ మీరా పూల రాజు ఏడుకొండలు అమీనా హనుమంతు గురవయ్య నాగేశ్వరరావు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల ఆర్ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు సన్నిధి వెంకటేశ్వర్లు కే లింగయ్య కే జానయ్య బి రామారావు బ్రహ్మం షేక్ మీరా పూల రాజు ఏడుకొండలు అమీనా హనుమంతు గురవయ్య నాగేశ్వరరావు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతికి తరలి రండి.



## -బంజారాల ఐక్యతను సహకరించగలరు.
## -లంబాడ సంఘాల ఐక్యవేదిక నాయకులు దేవీలాల్ నాయక్.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. ఎదురుగడ్డ గ్రామపంచాయతీ నందు.బంజారా జాతి సోదరా సోదరిమణులకు ఈనెల 17 తారీఖున ఉదయం 9గంటలకు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతిని లక్ష్మిదేవి పల్లి మండలం, ఎదురుగడ్డ గ్రామపంచాయతీ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల అన్ని లంబాడా సంఘాలు ఐక్యంగా, నిర్వహిస్తున్నాయి,కావునా ప్రతి బంజారా బిడ్డ ఈయొక్క కార్యక్రమానికి హాజరయ్యి బంజారాల ఐక్యతకు సహకరించగలరు. ఈయొక్క కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , వైరా శాసనసభ్యులు బంజారా ముద్దుబిడ్డ మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిధులుగా హాజరువుతున్నారు.లంబాడా సంఘాల ఐక్యవేదిక

# తెలంగాణ ఉద్యమకారులు-ముధోల్ నియోజకవర్గము" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామరావు పాటిల్

**-అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 16:– శనివారం భైంసా పట్టణంలోని డాక్టర్ అసోసియేషన్ భవనములో తెలంగాణ తెలుగు కళానిలయము, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ముధోల్ నియోజకవర్గము అలాగే బాల రామ శతకం పుస్తకావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.రాచరిక పరిపాలన వలన వలస పాలకుల పరిపాలన వలన అణగారిన తెలంగాణను విముక్తి చేయడానికి తెలంగాణ బిడ్డలు ధైర్య సాహసాలతో పోరాడి తెలంగాణను సాధించారు. ఈ పోరాటంలో ముధోల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ భాగస్వాములై ఉద్యమానికి ఊపిరి పోశారు. ఈ ఉద్యమకారులు చరిత్రను పుస్తక రూపంలో తీసుకొని రావడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ప్రయత్నం ఫలితంగా తెలంగాణ తెలుగు కళానిలయం రచయితల ఈ పుస్తకాన్నితీసుకురావడంఅభినందనీయమన్నారు. తెలంగాణ తెలుగు కళానిలయం కార్యవర్గ సభ్యులు సోమ జనార్ధన్ రెడ్డి, జాదవ్ పుండలీక్ రావు పాటిల్, కడారి దశరథ్, పీసర శ్రీనివాస్ గౌడ్, బసవరాజులు, సంయుక్తంగా తెలంగాణ ఉద్యమకారులు నియోజవర్గం పేరిట పుస్తకాన్ని తీసుకొని రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి, భైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఏ. దామోదర్ రెడ్డి , తెలంగాణ ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, మాజీ చైర్మన్ రాజేష్ బాబు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు నాగనాథ్ రచయితలు, జాదవ్ పుండలిక్ రావు పాటిల్, పీసర శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకారులు, జేఏసీ నాయకులు రవి పాండే, గిరిధర్ జంగ్మే, గౌతమ్ పింగ్లే, భీంరావ్ డోన్ గ్రే, ముధోల్ నియోజకవర్గం ఉద్యమకారుల అధ్యక్షులు భోంస్లే పండిత్ రావు, జిల్లా నాయకులు చాకేటి లస్మన్న, కుబీర్ అధ్యక్షులు పుప్పాల పీరాజీ, కుంటాల అధ్యక్షులు రమేష్ గౌడ్, సోలంకి భీమ్ రావు, బాశెట్టి రాజన్న,మాజీ కౌన్సిలర్ గౌతమ్ పింగ్లే, తలోడ్ శ్రీనివాస్, కూన వనిత, టి.జగన్, గైని భోజన్న (నాని), సయ్యద్ ఇస్మాయిల్, నిర్మల్, సారంగాపూర్, సోన్, నర్సాపూర్, తానూర్, లోకేశ్వరం, ముధోల్, కుంటాల, కుబీర్, బాసర , భైంసా మండలాల ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపుల సంఖ్యపై ప్రభుత్వం రీ సర్వే చేపట్టాలి

**-రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిరసన కార్యక్రమాలు.**

పినపాక, పిబ్రవరి 16(తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,సింగిరెడ్డిపల్లి గ్రామంలో ఉమ్మడి మండలాల మున్నూరు కాపు సంయుక్త సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డు ఏసుబాబు పటేల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సంయుక్త సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డు ఏసుబాబు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో భాగంగా మున్నూరు కాపు జనాభాను తక్కువ చూపించడం, తెలంగాణ రాష్ట్ర జనాభాలో 40 లక్షల పైచిలుకు ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో తక్కువ సంఖ్యలో చూపించటం, బీసీ జనాభాలో అత్యల్ప సంఖ్యను సభలో ప్రకటించటం మమ్మల్ని విస్మయానికి గురి చేసిందని, 2000,2014 సంవత్సరాలలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న బీసీ జనాభా ఇప్పుడు లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని, జనాభా సంఖ్య పెరగకుండా తగ్గటాన్ని గమనిస్తే కుల గణన సర్వేపై అనేక అనుమానాలకు దారితీస్తుందని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ రీ సర్వే చేపట్టి చిత్తశుద్ధితో మా మున్నూరు కాపు జనాభా



సంఖ్యను ప్రకటించాలని లేకపోతే తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ%శీ% ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక – కరకగూడెం ఉమ్మడి మండలాల మున్నూరు కాపు సంఘం నాయకులు పోతునూరికొండయ్య,బొడ్డునాగేశ్వరరావు,గారేదుర్గయ్య,గుండారపు. వెంకటేశ్వర్లు, సింగారపు నాగేశ్వరరావు,బొడ్డు హరిబాబు,రోడ్డ సాంబశివరావు.ఆళ్ల సాయి హనుమంతుల.నిఖిల్ హనుమంతుల.గంగయ్య కొమ్మరాజు,పుల్లారావు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో పరీక్ష సెంటర్ ను ఏర్పాటు చేయాలి

హుజురాబాద్ ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)అనేక కారణాల వల్ల చదువు మధ్యలో మానివేసి అందివచ్చిన అవకాశంగా భావించి ఓపెన్ స్కూల్లో చేరి మళ్ళీ చదివుకొనసాగిస్తున్నామని, 'దేవుడు వరమిచ్చిన పూజారి పూజారి అడ్డుకుంటున్నట్లు' మా పరిస్థితి ఉన్నదని ఓపెన్ స్కూల్ విద్యార్థులు వాపోయారు. వీణవంక, శ్రీరాంపూర్, ఓదెల, ఇల్లందుకుంట మరియు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలాల నుండి అనేక వ్యయప్రాయాసలకొర్చి జమ్మికుంట స్టడీ సెంటర్ కు వచ్చి చదువుకోవడం జరుగుతుందని, వారం వారం చెప్పలేనంత ఆర్థిక భారాని బరిస్తున్నప్పటికి పరీక్ష సెంటర్ జమ్మికుంటలో కాకుండా హుజురాబాద్ లో ఉండడం వలన మరింత ఇబ్బందులు పడే



అవకాశం ఉన్నదని జమ్మికుంట ఓపెన్ స్కూల్ సెంటర్ లో పదవ తరగతి, ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థులు వారి బాధలను వెళ్లబుచ్చారు. పరీక్ష సెంటర్ ను కూడా జమ్మికుంట కేంద్రంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు వారు వినతిపత్రం సమర్పించారు.

# మండల వాసికి పరాగ మంజరి అవార్డు...

గుండాల, తెలంగాణ పత్రిక : హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సెమినార్లోచిలుకూరి శివాని తండ్రి పాండురంగయ్య గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఒక పుప్పొడి నేత పరాగ మంజరి డిజైన్ పై గుర్తింపు పొందడంతో ప్రత్యేకంగా ఆహ్వానించి అవార్డు ను సురేష్ ఫార్మర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎక్రీసెట్ ప్రొఫెసర్ మెక్బుల్ హైమద్ హెడ్ మూలాన హోజద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకు0ది అనంతరంమాట్లాడుతూ పరాగ పుప్పొడి- మంజరి అంటే డిజైన్. సంస్కృతం నుండి తెలుసుకున్న ఈ పదాలను మా ప్రాజెక్టుకు పెట్టారు. బీఎస్సీ అగ్రికల్చర్ చేయాలనుకున్న కుదరక బాటని సబ్జెక్టు తీసుకున్నా ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ బోటని చేస్తున్నాను. నాకు డ్రాయింగ్ కూడా తెలుసు బోటని ప్రొఫెసర్ విజయభాస్కర్ రెడ్డి నాకు ఈ డిజైనింగ్ టాపిక్ ఇచ్చారు. దానిని ఎలా మీ ముందుకు తీసుక రాగలిగాను. పరాగ రేణువులను రెండు విధాలుగా మైక్రోస్కోప్ చేశాను. లైట్ మైక్రోస్కోపీలో ఫ్లవర్ స్ట్రక్చర్, సేమ్ (స్కానింగ్ ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్) లో పుప్పొడి రేణువులను స్కాన్ చేశాను. భూమి పైన లక్షలాది మొక్కలు ఉన్నాయి వాటి పువ్వులు వేటికవి భిన్నంగా ఉంటాయి. ఇక వాటిలో పరాగ రేణువులు మరింత భిన్నంగా ఉంటాయి. మందార, వేప, తులసి, తిప్పతీగ, తుమ్మ, అర్జున,ఉల్లి పాయ, కాకర, ఆరెంజ్, జొన్న, మొక్కజొన్న, దోసపూత,ఇలా దాదాపు 70 రకాల పుప్పడి వేణువులను స్కాన్ చేసి స్కెలిటన్ నుంచి మోటిఫ్స్ ను వెలుగులోకి తీసుకువచ్చాను. ఈ అందమైన పరాగ రేణువుల నుంచి మోటిక్స్ డిజైన్స్ గా తీసుక రావడానికి నాలుగు నెలలు సమయం పట్టింది. ఇప్పటివరకు సాఫ్ట్ వేర్ లోనే టెక్స్ టైల్స్ ప్యాటర్న్ ని తీసుకున్నాను . మాది చేనేత కుటుంబము. నేను చేసిన ఈ ప్రింట్స్ క్లాత్స్ మీదకు తీసుక వచ్చాను. ఈ ప్రింట్ ను నేటితోనూ బిజినెస్ గా తీసుకోవచ్చు ఎంబ్రాయిడింగ్ కూడా చేయవచ్చును నేను టీ షర్టుపై బెడ్ షీట్ పై కూడా వర్క్ చేశాము. దీనిని తెలంగాణ ప్రభుత్వం టెక్స్ టైల్స్ శాఖకు అందించి వారి సపోర్టు తీసుకుంటామని ఆశిస్తున్నాను అని చిలుకూరి శివాని అన్నారు.


# గరీంపేట గ్రామపంచాయతీలో సహస్ర హాస్పటల్. మెడికల్ క్యాంపు నిర్వహించారు

**-ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని గర్రిపేట గ్రామపంచాయతీ నందు సహస్ర ఆస్పటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినారు ఈ యొక్క క్యాంపులో పలువురు డాక్టర్ల సూచనల మేరకు, ఏజెన్సీ ప్రాంతంలో ప్రబలుతున్న విష జ్వరాలు మారేలియా డెంగు వంటి వ్యాధి నిరోక టీకాలు వేయించుకోవాలని, అవి కూడా తగు మోతాదులో తీసుకోవాలని సూచించారు, ఈ యొక్క కార్యక్రమంలో, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసరమైన లక్ష్మణ్, సుజాతనగర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బీరెల్లి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామకృష్ణ రెడ్డి బోయిన వెంకన్న,కలకుంట్ల వెంకట్ తుంపూరి వెంకన్న, గ్రామస్తులు పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధు వరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 16రాజపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన కాకల్ల ఇస్తారి కూతురు సాహితీ, పాతజాల గ్రామానికి చెందిన కందూరి కిష్టయ్య కుమారుడు రాజేష్ వివాహ వేడుక కార్యక్రమానికి ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డిగుంటి మధుసూదన్ రెడ్డి హాజరై వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, కళ్లెం పాండు, దొడ్డి తిరుపతి,నంగి బాబు,కర్రె రమేష్ (వేచరేణి) తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేలో నమోదు చేసుకోనివారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక): మెదక్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఆదివారం ఐనప్పటికి ప్రజా పాలన సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వాళ్లకు మరొక అవకాశం కల్పించామన్నారు. టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు. ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని, ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చని, లేదా ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీసులో ఉన్న ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం నుండి 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఈ అవకాశాన్ని ఇంతకు ముందు సర్వేలో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఎంపీడీవో రఘు సంబంధిత పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# సి ఏ సి సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-నిత్యం సేవలు అందిస్తాం నిర్వాహకులకు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి పాలేరుసి ఎ సి కామన్ సెంటర్ వి ఎల్ ఇ యడవల్లి సంధ్య మధు కుమార్ ఆధ్వర్యంలో చెరువు మాదారం గ్రామంలో ప్రజలకు సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ సర్వీస్ ని మన గ్రామంలోని ప్రజలు అన్ని ఆన్లైన్ సర్వీసులు ఉపయోగించుకోవాలని ఈ వాహనాన్ని యడవల్లి సంధ్య డియం సురేష్ కోఆర్డినేటర్ ఫయాజ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు ప్రచారం చేయడం జరిగింది. అందరూ ఈ సర్వీసులు మన గ్రామంలో ఉన్నటువంటి మధుశ్రీ ఆన్లైన్ సెంటర్ ని ఏ సర్వీస్ కైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.




# మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి17 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక) మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు.కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు- అమలు విధానాలు- పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు మరియు బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ మరియు ఫైనాన్స్ అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ మరియు కార్యాలయ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చివరి నిమిషంలో ప్లాట్ ఫాం మారిందనడంతో గందరగోళం




**- ఒక్కసారిగా జనం మెట్లవైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట**

**-18 మంది మృతి.. మరో 30 మంది ప్రయాణికులకు గాయాలు**

**- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం.. కేంద్రం ప్రకటన**

చివరి నిమిషంలో ప్రయాగ్ రాజ్ ఎక్స్ ప్రెస్ ప్లాట్ ఫాం మారిందనే ప్రచారమే ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాటకు దారితీసిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రయాగ్ రాజ్ ఎక్స్ ప్రెస్ ప్లాట్ ఫాం నెంబర్ 14 పైకి వస్తుందని, 10:10 గంటలకు బయలుదేరుతుందని అధికారులు తొలుత అనౌన్స్ మెంట్ చేశారు. ఈ ట్రైన్ కు దాదాపు 1500 జనరల్ టికెట్లు అమ్మినట్లు తెలుస్తోంది. ప్రయాగ్ రాజ్ వెళ్లేందుకు ఈ టికెట్లు కొనుగోలు చేసిన జనం 14వ నెంబర్ ప్లాట్ ఫాంపైకి చేరుకున్నారు. అదే ప్లాట్ ఫాంపైకి రావాల్సిన స్వతంత్రతా సేనాని ఎక్స్ ప్రెస్, 13వ నెంబర్ ప్లాట్ ఫాంపైకి రావాల్సిన భువనేశ్వర్ రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్ల కోసం అప్పటికే ఆయా ప్లాట్ ఫాంలపైన పెద్ద సంఖ్యలో జనం ఉన్నారు.ఆ రెండు రైళ్లు ఆలస్యం కావడంతో ప్లాట్ ఫాంలపై రద్దీ పెరిగిపోయింది. రాత్రి 9:55 గంటలకు ప్రయాగ్ రాజ్ ఎక్స్ ప్రెస్ మరో ప్లాట్ ఫాంపైకి వస్తుందనే ప్రచారం జరిగింది. ట్రైన్ బయలుదేరడానికి ఎక్కువ సమయం లేకపోవడంతో ప్రయాగ్ రాజ్ వెళ్లేందుకు 14వ నెంబర్ ప్లాట్ ఫాంపై వేచి ఉన్న జనమంతా మెట్లవైపు కదిలారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో కదలడమే కష్టమవుతుండగా రైలు ఎక్కడ వెళ్లిపోతుందోననే ఆందోళనతో తోపులాట జరిగింది. మెట్లపైకి జనం ఒక్కసారిగా చేరడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. మహిళలు, పిల్లలు మెట్లపై పడిపోయారు. దీంతో జనం వారిని తొక్కుకుంటూ వెళ్లారు.ఈ ఘటనలో 11 మంది మహిళలు, ఐదుగురు చిన్నారులు సహా 18 మంది చనిపోయారు. మరో 30 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. కాగా, ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేంద్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపింది. మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్ట పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా మృతుల కుటుంబాలకు ట్విట్టర్ ద్వారా సంతాపం తెలిపారు. తొక్కిసలాట ఘటనపై రైల్వే శాఖ విచారణకు ఆదేశించింది.

# అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి

**- హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం**

**- లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**- అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి**

**తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే ఎక్కువయ్యారని చమత్కారం**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు. ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడంలేదని విచారం వ్యక్తం చేశారు. తప్పు చేయొద్దు అని చెప్పేవాళ్లకంటే... మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని, అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.